


పాఠకులకు, చందాదారులకు, విలేకరులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు. గురువారం, శుక్రవారం కార్యాలయానికి సెలవు. రేపు, ఎల్లుండి పత్రిక వెలువడదు. పునఃదర్శనం ఆదివారం

ఆర్ఎన్ఐ/2009/ 28733 స్థాపితం : 2003

# ఆంధ్రనాడు

తెలుగు దినపత్రిక

సంపుటి : 22 సంచిక: 330 తిరుపతి తేది : గురువారం 15 జనవరి 2026 పేజీలు : 08 ధర : రూ.6 PUBLISHED FROM TIRUPATI, CHITTOOR, ANNAMAIAH, ANANTHAPUR DISRICTS



# తిరుపతి నగరమంతా... టౌన్ 'అన్' ప్లానింగ్

- అక్రమ నిర్మాణాలతో కాంక్రీట్ జంగల్ గా తిరుపతి నగరం
- కారకులైన ఉద్యోగుల పై క్రమశిక్షణా చర్యలు లేవు
- ఆ శాఖలో అధికారుల మధ్య విభేదాలు తారా స్థాయి
- శాఖ పై పట్టు కోల్పోయిన ఉన్నతాధికారి
- కూరపాటి లే ఔట్ లో టౌన్ ప్లానింగ్ శాఖ పరువు సమాధి
- కక్కుర్తి తో కాసులతో కుమ్ములాట
- బహిరంగ దోపిడీపర్వం

**తిరుపతి– ఆంధ్రనాడు**

తిరుపతి నగర పాలక సంస్థలో కీలక విభాగమైన టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహార శైలి కారణంగా పట్టణ ప్రణాళిక కుంటు పడుతోంది. ప్రణాళికా బద్దంగా విధులు నిర్వహించి ప్రజల సమన్వయంతో నగరాన్ని ఓ ప్రణాళికతో సుందరంగా తీర్చిద్దిద్దాల్సిన ఆ శాఖ ఉద్యోగులు లంచాల కోసం తిరుపతి నగరాన్ని ఓ కాంక్రీట్ జంగల్‌గా మార్చి వేస్తున్నారు. ఇతర విభాగాలలో ఉదోగుల కొరత కారణంగా నగరాభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. కానీ టౌన్ ప్లానింగ్ శాఖలో 102 మంది టౌన్ ప్లానింగ్ సెక్రటరీ లు ఉన్నప్పటికీ నగరం అంతటా అనధికార నిర్మాణాలు పెరిగి పోతున్నాయి. క్షేత్ర స్థాయిలో ఇంత మంది ఉద్యోగులను వినియోగించి నగరంలో ఆణువణువునూ పర్యవేక్షించేందుకు అవకాశం ఉన్నప్పటికీ, ఉన్నత స్థాయి అధికార యంత్రంగం అవినీతి దాహం కారణంగా నగరం లో ఆక్రమ నిర్మాణాలు నివారించలేకపోతున్నారు. కమీషనర్ సైతం ఈ శాఖ పై పట్టు కోల్పోయి, నగర ప్రణాళికకు విఘాతం కలుగుతోందని తిరుపతి నగర బాహ్య స్వరూపం చూస్తే ఇట్టే తెలిసిపోతుంది.

**అంతర్గత విబేధాలు – పట్టణ ప్రణాళికకు తూట్లు**

నగర పాలక సంస్థ లో కీలక విభాగమైన టౌన్ ప్లానింగ్ ఉద్యోగుల విధులైన పట్టణ ప్రణాళిక, భవన నిర్మాణ అనుమతులు, రెగ్యులేషన్ల అమలు, ఆస్తుల రికార్డుల నిర్వహణ, ప్రజల ఫిర్యాదుల పరిష్కారం వంటి వాటిని చిత్తశుద్ధితో నిర్వహించి నగర అభివృద్ధికి పాటు పడాల్సిన ఉద్యోగులు, సమన్వయ లోపంతో నగర ప్రజలకు సైతం ఇబ్బందులు తెస్తున్నారు. అంతర్గత విభేదాలు తో ఉన్నతాధికారులు నవ్వుల పాలవుతున్నారు. ఇటీవల నగరంలోని ఓ నివాస ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేటు ఆసుపత్రి నిర్మాణానికి అనుమతి ఇచ్చి అపహాస్యం పాలయ్యారు. ఆసుపత్రి నిర్మాణ సంస్థ యాజమాన్యం నుంచి అందిన లంచం వాటాలలో తేడాలు రావడంతో టౌన్ ప్లానింగ్ శాఖ కార్యాలయం లోనే బాహాటంగా వాగ్వాదాలకు దిగారు. ఈ విషయం మీడియాలో సైతం ప్రచురితమై నగర పాలక సంస్థ ప్రతిష్టను గంగ పాలు చేసారు. లంచాల కోసం అధికారులు బాహాటంగానే గొడవలు పడుతుంటే కమీషనర్ వారిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాల్సింది పోయి, వారి మధ్య సయోధ్య కుదిర్చి సాఫీగా అవినీతి పంపకాలు జరిగేటట్లు కృషి చేయడం ఇక్కడ కొసమెరుపు. ఇక నైనా కమీషనర్ ఉద్యోగుల పట్ల కఠినంగా వ్యవహరించక పోతే నగరంలో అనధికార నిర్మాణాలు ఎక్కువై ఆమోదిత ప్రణాళికల ఉల్లంఘనలను నిలువరించలేని స్థితికి వెళ్లిపోయే ప్రమాదం ఉంది.

**కారకులపై చర్యలు లేవా?**

నగరంలో అక్రమ, అనధికార నిర్మాణాలు ఎక్కవగా జరగడానికి వార్డు సచివాలయాలలోని టౌన్ ప్లానింగ్ సెక్రటరీల తమ లంచాల కారణంగా పర్యవేక్షణా లోపించి అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారు. తిరుపతి నగరం పరిపాలనా పరంగా 50 వార్డులుగా విభజించబడింది. అన్ని వార్డులకు కలిపి 102 సచివాలయాలు ఉన్నాయి. అందులో దాదాపు 95 మందికి పైగా టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు విధులు నిర్వహిస్తున్నారు. తిరుపతి నగరం యొక్క వైశాల్యం సుమారు 30 చదరపు కిలోమీటర్ల వరుకూ ఉంటుంది . ఈ ప్రాంతాన్ని పర్యవేక్షించడానికి 95 మంది సెక్రటరీలు సరిపోతారు.

- మిగతా 2లో..



## దేశ ప్రజలకు ప్రధాని మోదీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు

- సూర్య భగవానుడు అందరినీ ఆశీర్వదించాలని ప్రార్ధన
- శుభాకాంక్షలు తెలియజేసిన కేంద్ర మంత్రులు నడ్డా, జైశంకర్

**న్యూఢిల్లీ– ఆంధ్రనాడు, జనవరి 14**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం దేశ ప్రజలకు మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరి

- మిగతా 2లో..

# థాయ్‌లాండ్‌లో రైలు ప్రమాదం...

- రైలుపై జారిపడిన క్రేన్..
- పట్టాలు తప్పిన బోగీలు
- 32 మంది మృతి..
- 60 మందికి పైగా గాయాలు



**థాయ్‌లాండ్ – ఆంధ్రనాడు, జనవరి 14**

థాయ్‌లాండ్‌లో బుధవారం ఘోర రైలు ప్రమాదం జరిగింది. నిర్మాణంలో ఉన్న హైస్పీడ్ రైల్వే లైన్‌కు చెందిన భారీ క్రేన్ ఒకటి ప్రయాణికులతో వెళ్తున్న రైలుపై కూలిపోవడంతో 22 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో మరో 30 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే, బ్యాంకాక్‌కు ఈశాన్యంగా సుమారు 230 కిలోమీటర్ల దూరంలోని నఖోన్ రచాసిమా ప్రావిన్స్‌లోని సిఖియో జిల్లాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9 గంటల సమయంలో, బ్యాంకాక్ నుంచి ఉబాన్ రచాథని ప్రావిన్స్‌కు వెళ్తున్న స్పెషల్ ఎక్స్‌ప్రెస్ నెం.21 రైలుపై క్రేన్ కూలింది. ఈ రైలులో ప్రమాద సమయంలో 195 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. క్రేన్ బలంగా ఢీకొట్టిన ధాటికి రైలుకు

- మిగతా 2లో..



## నారావారిపల్లెలో మంత్రి లోకేశ్ 81వ రోజు ప్రజాదర్బార్

- పెద్దఎత్తున తరలివచ్చి వినతులు సమర్పించిన ప్రజలు
- భూ వివాదాలు, ఉద్యోగ సమస్యలు, టీటీడీ విధానాలపై పలు విజ్ఞప్తులు
- అందిన వినతులను పరిశీలించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ
- ప్రతి ఒక్కరినీ పలకరించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్

2లో




## చోరీ రూ.5వేల కన్నా తక్కువ వుంటే కేసు నమోదుకు వీల్లేదు

- హైకోర్టు మేజిస్ట్రేట్ నుంచి అనుమతి తీసుకోవాలి

**అమరావతి – ఆంధ్రనాడు, జనవరి 14**

చోరీ ఆస్తి విలువ రూ.5వేలు, అంతకంటే తక్కువగా ఉంటే పోలీసులు నేరుగా కేసు నమోదు చేయడానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. అది 'నాన్–కాగ్నిజబుల్' నేరం కిందకు వస్తుందని, కాబట్టి మేజిస్ట్రేట్ నుంచి ముందుగా అనుమతి తీసుకోవడం తప్పనిసరి తెలిపింది. ఇలాంటి కేసుల్లో పోలీసులు యాంత్రికంగా కేసు నమోదు చేయడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. పోలీసులు

- మిగతా 2లో..

# భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు కుటుంబం




**చంద్రగిరి – ఆంధ్రనాడు, జనవరి 14**

నారావారిపల్లెలో బుధవారం జరిగిన భోగి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలను భార్య భువనేశ్వరితో సహా కుటుంబ సభ్యులతో కలిసి సిఎం ఆసక్తిగా తిలకించారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పేలా నారావారిపల్లెలో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి.



## ఏపీలో ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్లు విడుదల

- 15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు ఏపీకి నిధులు విడుదల చేసిన కేంద్రం
- నిధుల వినియోగం పెరగడం పట్ల కేంద్రం సంతృప్తిని వ్యక్తం చేసిందన్న సత్యకుమార్
- మిగులు నిధుల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో చర్చలు ప్రారంభించాలని అధికారులకు ఆదేశం

2లో

## థాయ్‌లాండ్‌లో రైలు ప్రమాదం...

(మొదటిపేజీ తరువాయి)

చెందిన మూడు బోగీలు పట్టాలు తప్పాయి. వెంటనే మంటలు చెలరేగి దట్టమైన పొగలు కమ్ముకున్నాయని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. హైడ్రాలిక్ కట్టర్ల సహాయంతో బోగీలలో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసి, క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. “ఈ ప్రమాదంలో 22 మంది మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు” అని నఖోన్ రచాసిమా ప్రావిన్షియల్ పోలీస్ చీఫ్ థచాపోన్ చిన్నవాంగ్ మీడియాకు ధ్రువీకరించారు. మృతుల సంఖ్యపై తొలుత భిన్నమైన నివేదికలు వెలువడినప్పటికీ, చివరకు పోలీసులు 22 మంది మరణించినట్లు స్పష్టం చేశారు. థయ్-చైనీస్ హై-స్పీడ్ రైల్వే ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో భాగంగా ఈ క్రేన్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ ఘటనపై థయ్‌లాండ్ రవాణా శాఖ మంత్రి ఫిఫత్ రచాకిత్‌ప్రకార్న్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని స్టేట్ రైల్వే ఆఫ్ థయ్‌లాండ్ ను ఆయన ఆదేశించారు.

## దేశ ప్రజలకు ప్రధాని మోదీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

జీవితాల్లో శ్రేయస్సు, విజయం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ‘ఎ’ వేదికగా స్పందిస్తూ, “పవిత్రమైన మకర సంక్రాంతి సందర్భంగా దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమైన నువ్వులు-బెల్లం తీపిదనంతో నిండిన ఈ దివ్యమైన పండుగ, ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, శ్రేయస్సు, విజయాన్ని తీసుకురావాలి. సూర్య భగవానుడు మనందరినీ ఆశీర్వదించాలి” అని పేర్కొన్నారు. మకర సంక్రాంతి, మాఘ్ బిహు, పొంగల్ వంటి పండుగలు భారతదేశపు పంట కోతల పండుగలని, ఇవి మన దేశ సంప్రదాయాల గొప్పతనాన్ని చాటి చెబుతాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వ్యవసాయ సంస్కృతితో ముడిపడి ఉన్న ఈ పండుగలు రుతువుల మార్పుకు సూచికగా నిలుస్తాయని, ప్రకృతి, సాంస్కృతిక వైవిధ్యం, సామాజిక సామరస్యాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. కేంద్ర మంత్రి జేపీ నడ్డా కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. “ధర్మం, సేవ, దానధర్మాలతో ముడిపడిన ఈ పవిత్ర పండుగ సందర్భంగా అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను సుసంపన్నం చేసే ఈ పండుగ సమాజానికి సానుకూలత, సమానత్వం, అంకితభావాన్ని అందిస్తుంది. ఈ పర్వదినం అందరి జీవితాల్లో ఆరోగ్యం, శ్రేయస్సు, సౌభాగ్యం తీసుకురావాలని సూర్య భగవానుడిని ప్రార్థిస్తున్నాను” అని ఆయన అన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పందిస్తూ, “మకర సంక్రాంతి, మాఘ్ బిహు, పొంగల్ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ పండుగలు అందరికీ శ్రేయస్సు, శాంతి, సమృద్ధిని ప్రసాదించాలి” అని ఆకాంక్షించారు

### చోరీ రూ.5వేల కన్నా తక్కువ వుంటే

## కేసు నమోదుకు వీల్లేదు

(మొదటిపేజీ తరువాయి)

నేరుగా కేసు నమోదు చేస్తే అది చట్ట దుర్వినియోగం అవుతుందని పేర్కొంది. గనులు, ఖనిజాల చట్టం కింద నమోదైన నేరాల్లో ప్రభుత్వం నియమించిన అధికారి రాతపూర్వక ఫిర్యాదు మేరకు మాత్రమే కేసును సంబంధిత కోర్టు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని వివరించింది. పోలీసుల చార్జిషీట్ ఆధారంగా కేసును కాగ్నిజబుల్ కింద తీసుకునేందుకు చట్టంలో అనుమతి లేదని వెల్లడించింది. రషీదుల్లా అనే వ్యక్తిపై కర్నూలు జిల్లాలోని సి.బెళగల్ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేస్తూ కర్నూలు మొదటి తరగతి జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప ఇటీవల తీర్పు చెప్పారు. ప్రభుత్వం నియమించిన అధికారి రాతపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ముందుకు వెళ్లేందుకు ఈ తీర్పు అడ్డం కాదన్నారు. ఎమ్మిగనూరుకు చెందిన రషీదుల్లా ట్రాక్టర్లో ఇసుక తరలిస్తూ పట్టుబడితే, సి. బెళగల్ పోలీసులు రషీదుల్లా మరికొందరిపై కేసు నమోదు చేశారు. కర్నూలు మొదటి తరగతి జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో చార్జిషీట్ ను కొట్టేయాలంటూ దాఖలు చేసిన పిటీషన్‌లో హైకోర్టు తీర్పు వెలువరించింది.

**ప్రభుత్వ ఆస్తులు ఒకరిద్దరు చేతుల్లో ఉండటం సరికాదు : హైకోర్టు**

ప్రభుత్వ వనరులు లేదా ఆస్తులు కేవలం ఒకరిద్దరి చేతుల్లో ఉండటానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. గుత్తాధిపత్యం అంతిమంగా వ్యక్తిగత ప్రయోజనాలకు దారి తీస్తుందని హెచ్చరించింది. ఒకే వ్యక్తికే పలు ఓపెన్ స్పేస్లు ఇవ్వడం సరికాదని ఆర్‌టిసి యాజమాన్యానికి తేల్చి చెప్పింది. ఒకే వ్యక్తి పలు ఓపెన్ స్పేస్లు పొంది, వాటిని సబ్ లీజుకి ఇచ్చి వ్యక్తిగత ప్రయోజనం పొందారని తేల్చింది. టెండర్, లైసెన్స్ నిబంధనలను దుర్వినియోగం చేశారని తప్పు పట్టింది. ఇకపై కొత్తగా ఇచ్చే టెండర్లలో ఒక వ్యక్తి కేవలం ఒకే లైసెన్స్ లేదా ఒకే స్థలం కోసం మాత్రమే బిడ్ వేసేలా నిబంధన రూపొందించాలని ఆర్‌టిసిని ఆదేశించింది. కడప రీజియన్, ఎర్రగుంట్ల బస్టాండ్లో ఓపెన్ స్పేస్ల కేటాయింపు కోసం ఆర్‌టిసి యాజమాన్యం 2024 జనవరి 4న జారీ చేసిన టెండర్ నోటిఫికేషనన్ రద్దు చేసింది. ఆ టెండర్ ప్రక్రియలో పాల్గని డబ్బులు కట్టిన వారందరికీ, పిటిషనర్లకు డిపాజిట్లను 3 వారాల్లోగా తిరిగి చెల్లించాలని జస్టిస్ గన్నమనేని రామకఅష్ణ ప్రసాద్ ఇటీవల తీర్పు వెలువరించారు.

## రోశయ్య కుటుంబ సభ్యులకు ఫోన్ చేసిన సీఎం చంద్రబాబు

**- మాజీ సీఎం కొణిజేటి రోశయ్య అర్ధాంగి శివలక్ష్మి కన్నుమూత**

**- వృద్ధాప్య సమస్యలతో హైదరాబాద్‌లోని నివాసంలో తుదిశ్వాస**

**- రోశయ్య కుమారుడు శివకుమార్‌కు ఫోన్ చేసి పరామర్శించిన సీఎం**

**అమరావతి– ఆంధ్రనాడు, జనవరి 14**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్, దివంగత నేత కొణిజేటి రోశయ్య ఇంట విషాదం నెలకొంది. ఆయన అర్ధాంగి శివలక్ష్మి (86) సోమవారం ఉదయం కన్నుమూశారు. ఈ వార్త తెలిసిన వెంటనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. హైదరాబాద్ అమీర్‌పేటలోని నివాసంలో ఉంటున్న శివలక్ష్మి, గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే జనవరి 12న తుదిశ్వాస విడిచారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె మరణవార్త తెలియగానే పలువురు రాజకీయ ప్రముఖులు, పార్టీలకు అతీతంగా నాయకులు వారి నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం చంద్రబాబు, రోశయ్య కుమారుడు శివకుమార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. శివలక్ష్మి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. రోశయ్య కుటుంబంతో తనకు దశాబ్దాలుగా ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ వారిని ఓదార్చారు.

### తిరుపతి నగరమంతటా

## టౌను ‘అన్’ ప్లానింగ్

(మొదటిపేజీ తరువాయి)

నగర ప్రజలు ఎవరైనా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే వారిని అడ్డుకుని నిబంధనల మేరకే నిర్మాణాలను చేయించవచ్చు. అయినప్పటికీ నగరంలో అక్రమ, అనధికార నిర్మాణాలు ఏమాత్రం తగ్గడం లేదు. ఏ స్థాయిలో అక్రమ నిర్మాణాలు ఉన్నాయో తెలుసుకోవాలంటే, బిపిఎస్ కు వచ్చిన అర్జీల సంఖ్య బట్టి అంచనాకు రావచ్చు. ఇలా బిపిఎస్ వచ్చిన అర్జీల అన్నింటినీ నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలుగా చెప్పవచ్చు. క్షేత్ర స్థాయిలో వీటన్నింటినీ తొలిగానే గుర్తించి, అడ్డుకోవాల్సి ఉన్నా, వాటిని నిర్మించుకునే వరకూ వేచి చూసి బిపిఎస్ కు తెప్పించిన టౌన్ ప్లానింగ్ సెక్రటరీలపై చర్యలు తీసుకోవాలి. ఇటీవల కాలంలోనే వందలాది అక్రమ నిర్మాణాలు వెలిసినా కనీసం ఒక్కరి పైనా క్రమశిక్షణా చర్యలు తీసుకున్న సందర్భమేమీ లేదు.

**రాజకీయ ఒత్తిడులు నిబంధనల ఉల్లంఘనకు మరో కారణం**

టౌన్ ప్లానింగ్ శాఖ లో సెక్రటరీల మొదలు ఉన్నతాధికారులకు వరకూ కలిగిన లంచాల దాహం అక్రమ నిర్మాణాల పుట్టుకకు ఓ కారణమైతే, రాజకీయ ఒత్తిళ్లు మరో కారణంగా చెప్పాలి. ప్రస్తుతం నగర పాలక సంస్థ పాలక వర్గం ఆధ్వర్యంలో నడుస్తోంది. దాంతో కార్పొరేటర్లు చెప్పిన విధంగా సంస్థ అధికారులు నడుచుకోవాల్సి వస్తోంది. సంస్థ లోని అన్ని విభాగాలలో ఈ సమస్య ఉన్నప్పటికీ టౌన్ ప్లానింగ్ విభాగంలో మరింత ఎక్కువగా ఉంది. కొన్ని వార్డులలో అయితే మరీ దారుణంగా ఉంది. ఎవరైనా నిర్మాణం ప్రారంభించాలంటే ముందుగా ఆ వార్డు కార్పొరేటర్ అనుమతి తీసుకోవాల్సిందే. కార్పొరేటర్ స్థాయికి తగిన మోతాదులో ముడుపులు సమర్పించుకోవాల్సిందే. తరువాత గానీ అనుమతి పత్రం నిర్మాణదారుని చేతికి అందదు. ఇదంతా చిన్నా చితక నిర్మాణదారులకు కలుగుతున్న సమస్య. అదే ఉన్నత స్థాయి వర్గాలకైతే కార్పొరేటర్లే దగ్గర ఉండి అధికారుల వద్ద నుండి అనుమతి తీయించి అక్రమ నిర్మాణాలు చేయిస్తారు. నగరం అక్రమ నిర్మాణాలతో నిండిపోవడానికి కొందరు అవినీతి అధికారులు పాటు, మరి కొంత రాజకీయ ఒత్తిడి కారణం అనేది ఘంటా పథంగా చెప్పవచ్చు.

ఏదేమైనా తిరుపతి నగరం ఆమోదిత పట్టణ ప్రణాళికకు అనుగుణంగా నిర్మితం కావడం లేదన్నది అక్షర సత్యం. దీనికి ఆ శాఖ లోని కొందరు అవినీతి ఉద్యోగులు కారణమైతే, ఈ శాఖ ఫై కమీషనర్ కు పట్టు లేకపోవడం కూడా మరో కారణంగా చెప్పాలి. అంతేనా అంటే ఆ శాఖ అధికారుల అవినీతి ని నిలువరించలేక పోగా, వారితో కలిసి కమీషర్ కూడా అవినీతికి పాల్పడుతున్నట్లు సంస్థ ఉద్యోగులు, ఆ శాఖ ఉద్యోగులకు లంచాలు సమర్పించుకున్న భవన నిర్మాణదారులు బహిరంగంగానే అంటున్నారు. తిరుపతి నగరంలో నిబంధనలకు విరుద్ధంగా వెలసిన అక్రమ నిర్మాణాలు వాటి కి సంబంధించిన టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి, కుమ్మక్కు, లంచాధికారులు సమాచారం. “కూరపాటి లే ఔట్ లో టౌన్ ప్లానింగ్ శాఖ పరువు సమాధి”

### నారావారిపల్లెలో మంత్రి లోకేశ్

## 81వ రోజు ప్రజాదర్బార్



**- పెద్దఎత్తున తరలివచ్చి వినతులు సమర్పించిన ప్రజలు**

**- భూ వివాదాలు, ఉద్యోగ సమస్యలు, టీటీడీ విధానాలపై పలు విజ్ఞప్తులు**

**- అందిన వినతులను పరిశీలించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ**

**- ప్రతి ఒక్కరినీ పలకరించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్**

**చంద్రగిరి – ఆంధ్రనాడు, జనవరి 14**

రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 81వ రోజుకు చేరుకుంది. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలోని తన నివాసంలో భోగి పండుగ రోజున (బుధవారం) ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. పండుగ పూట ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ను కలిసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేశ్, వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రజాదర్బార్‌లో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ సమస్యలు, స్థానిక అవసరాలపై వినతులు వెల్లువెత్తాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బసినికొండ గ్రామానికి చెందిన పత్తి శివకుమార్, తమకు వారసత్వంగా సంక్రమించిన 1.83 ఎకరాల భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. అలాగే, రామసముద్రం మండలం బలిజపల్లికి చెందిన కె. పార్వతి, తమ రెండెకరాల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

మరోవైపు, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కు సంబంధించిన పలు అంశాలపై కూడా మంత్రికి విజ్ఞప్తులు అందాయి. తిరుమలలో అంగప్రదక్షిణ కోసం ప్రస్తుతం ఉన్న ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి, భక్తుల సౌలభ్యం కోసం గతంలో మాదిరిగా ఆఫ్‌లైన్ టోకెన్లు జారీ చేయాలని ‘తిరుమలలో అంగప్రదక్షణ భక్తబృందం’ ప్రతినిధులు కోరారు. అదేవిధంగా, టీటీడీలో సొసైటీ విధానంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇతర ఉద్యోగులతో సమానంగా వైద్య సదుపాయం, శ్రీవారి దర్శనం కల్పించాలని సిబ్బంది విన్నవించుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు కోల్పోయిన వారు సైతం తమ గోడును మంత్రి లోకేశ్ ముందు వెళ్లబోసుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగంలో తొలగించిన 160 మంది కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్ సూపర్‌వైజర్లకు తిరిగి ఉద్యోగావకాశం కల్పించాలని ఏపీ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ కాంట్రాక్ట్ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న 150 ఎస్టీ ఎరుకల కుటుంబాలకు ఒకేచోట ఇళ్ల స్థలాలు కేటాయించాలని శ్రీ వేంకటేశ్వర ఎస్టీ ఎరుకల సంఘం విజ్ఞప్తి చేసింది. చిత్తూరు జిల్లా నింద్ర మండలం కచ్చరావేడు గ్రామంలో దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని స్థానికులు కోరారు. అందిన ప్రతి వినతిని ఓపికగా పరిశీలించిన మంత్రి లోకేశ్, సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ప్రజలు, కార్యకర్తలతో కలిసి ఫోటోలు దిగారు.

## ఏపీలో ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్లు విడుదల

**- 15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు ఏపీకి నిధులు విడుదలచేసిన కేంద్రం**

**- నిధుల వినియోగం పెరగడం పట్ల కేంద్రం సంతృప్తిని వ్యక్తం చేసిందన్న సత్యకుమార్**

**- మిగులు నిధుల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో చర్చలు ప్రారంభించాలని అధికారులకు ఆదేశం**

**అమరావతి– ఆంధ్రనాడు, జనవరి 14**

ఏపీలోని ఎన్డీయే ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఆరోగ్య రంగానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు ఆఖరి విడతగా రూ. 567 కోట్ల గ్రాంటును కేంద్రం విడుదల చేసింది. ఈ విషయాన్ని ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ... గత 19 నెలల కాలంలో 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 48 శాతం మేర నిధులను వినియోగించడం జరిగిందని తెలిపారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంలో నిధుల వినియోగం పెరగడం పట్ల కేంద్ర ప్రభుత్వం సంతృప్తిని వ్యక్తం చేసిందని చెప్పారు. ఇది, ఏపీ ప్రభుత్వానికి కేంద్రం గుర్తింపును ఇచ్చినట్టేనని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆరోగ్య రంగం మరింత బలోపేతం కావడానికి ఈ నిధులు ఉపయోగపడతాయని మంత్రి చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన మిగుల నిధుల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో వెంటనే చర్చలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి అన్ని రకాలుగా, పూర్తి స్థాయిలో ఆర్థిక సాయాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల బలోపేతం, ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తిగా పొందిన మూడవ రాష్ట్రంగా ఏపీ అవతరించిందని చెప్పారు.

## రెండోదశ పూలింగులో ఒకేచోట లేఅవుట్

**అమరావతి– ఆంధ్రనాడు, జనవరి 14**

అమరావతి రాజధాని విస్తరణలో భాగంగా రెండోదశలో 20,494 ఎకరాలు తీసుకుంటున్న ప్రభుత్వం అక్కడ భూములిచ్చే రైతులకు ఒకేచోట లేఅవుట్ వేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే అంచనాకు వచ్చినా ఎలా చేస్తే బావుంటుందనే అంశంపై మరింత సమాలోచనలు చేయాలని అనుకున్నారు. గత పూలింగు సమయంలో చేసిన లేఅవుట్ వల్ల ప్రభుత్వానికి అందాల్సిన ల్యాండ్ పార్సిల్స్ వేర్వేరు ప్రాంతాల్లో రావడంతో వాటిని కేటాయించాలన్నా ఇబ్బందికరంగా ఉందని నిపుణులు తెలిపినట్లు తెలిసింది. వేర్వేరు లేఅవుట్లు ఉండటంతో వాటన్నికీ వేర్వేరుగా సదుపాయాల కల్పన చేయాల్సి ఉండటం కూడా పెద్ద ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత భూ సమీకరణ ప్రాంతంలో ఒకేచోట లేఅవుట్ వేసి రైతులకు భూములు అప్పగించాలని అనుకున్నారు. పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని నాలుగు గ్రామాలకు ఒకచోట, తాడికొండ నియోజకవర్గ పరిధిలోని మూడు గ్రామాలకు ఒకచోట ఇవ్వాలని ప్రాథమికంగా ప్రతిపాదించారు. దానిపైనా ప్రభుత్వం ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు. లేదా ఏడు గ్రామాలకు ఒకేచోట ఇవ్వాలా అనేది మరో ప్రతిపాదనా ఉంది. దీనిలోనూ తుళ్లూరు మండల పరిధిలో ఉన్న మూడు గ్రామాలకు కొత్తగా లేఅవుట్ వేయాలా. లేక గతంలో ప్రభుత్వానికి సంక్రమించిన భూముల్లో ప్లాట్లు కేటాయించాలా అనేది కూడా మరొక ప్రతిపాదనగా ఉంది. ఇటీవల రైతులు కూడా ఇదే అంశాన్ని కాంపిటెంట్ అథరిటీల ముందుంచారు. వారు ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లారు. అయితే ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోని నేపథ్యంలో ఇప్పుడే స్పష్టత ఇవ్వలేమని దిగువస్థాయి అధికారులకు సమాచారం అందించారు. ఒకేచోట ప్లాట్లు వేసి ఇవ్వడం ద్వారా ప్రభుతానికి సంక్రమించే భూములు ఒకేచోట వస్తాయని, ప్రాజెక్టులకు, వేర్వేరు సంస్థలకు కేటాయించేందుకు వీలుగా ఉంటుందని అధికారులు ప్రతిపాదించినట్లు తెలిసింది. రెండోదశ ల్యాండ్ పూలింగు ఏరియాలో అమరావతి గ్రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పనులు చేపట్టనున్నారు. దీనిలో రైల్వేలైన్లు, స్పోర్ట్సిటీ, ఇన్నర్‌రింగురోడ్డు, స్మార్ట్ ఇండిస్ట్రీస్ వంటివి రెండోదశ పూలింగు ఏరియాలో చేపట్టనున్నారు. మూలపాడు వద్ద కట్టే వంతెన కూడా దాదాపు రెండోదశ పూలింగు ఏరియాలోకే వస్తుంది. దీంతో ఈ ప్రాంతానికి ప్రాధాన్యత ఏర్పడింది. మరో నెలరోజుల్లోపు పూలింగు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈలోపే దీనిపై స్పష్టమైన నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుతం పూలింగు కింద తీసుకునే భూమిలో 30 శాతం రోడ్లు, సదుపాయాలకు కేటాయిస్తారు. పార్కులు, ఆటస్థలాలు, ఓపెన్ స్పేస్‌కు 10 శాతం, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఐదుశాతం, అఫర్డబుల్ హౌసింగ్‌కు ఐదు శాతం కేటాయిస్తారు. మిగిలిన భూమిలో రైతుల వాటాపోను మిలిగినది ప్రభుత్వపరం అవుతుంది. ఇందులో మెట్ట ప్రాంత రైతులకు ఎకరాకు 26 సెంట్ల భూమి వరకూ వెళుతుంది. జరీబులో రైతులకు 30 సెంట్ల భూమి వస్తుంది. అసైన్డ్ రైతులకు కేటగిరీ వన్ వారికి 26 సెంట్లు వస్తుంది. మిగిలిన వారికి వారి కేటగిరీని బట్టి తగ్గుతూ ఉంటుంది.

# ఘనంగా రామక్రిష్ణారెడ్డి 90వ జయంతి వేడుకలు



**పెద్దపంజాణి– ఆంధ్రనాడు, జనవరి 14 :** చిత్తూరు మాజీ ఎంపీ నూతనకాల్వ రామక్రిష్ణారెడ్డి 90వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మండలంలోని ఎమ్మెల్యేస్ గ్రామైన కెళవాతిలో పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి, ఆయన భార్య రేణుకారెడ్డి, తమ్ముడు శ్రీనాథ్ రెడ్డి, మరదలు అనూషారెడ్డి తదితరులు రామక్రిష్ణారెడ్డి సమాది వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధి కొరకు మాజీ ఎంపీ రామకృష్ణారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, సింగల్ విండో అధ్యక్షుడు శ్రీరాములు, వీరప్పల్లి ఎంపీటీసీ సుబ్రమణ్యం తదితరులు వున్నారు.

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



**తిరుమల –ఆంధ్రనాడు, జనవరి 14:** చెన్నైకు చెందిన ధర లాజిస్టిక్స్ సంస్థ బుధవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి చేతులమీదుగా తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# సీపీఎం సీనియర్ నేత అవనిగడ్డ వీర వర్మ మృతి

## -భౌతిక దేహం వైద్య పరిశోధనల నిమిత్తం మెడికల్ కళాశాలకు

## -అంతిమయాత్రకు సీపీఎం రాష్ట్ర నేతలు

**తిరుపతి ప్రెస్ క్లబ్ –ఆంధ్రనాడు, జనవరి 14 :** సీపీఎం సీనియర్ నేత అవనిగడ్డ వీర వర్మ (84) బుధవారం నాటి ఉదయం స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని సీపీఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉద్యమంలో అవనిగడ్డ వీర వర్మ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. చివరి శ్వాస విడిచేంతవరకు పార్టీ కోసం తపించే వారని సైద్ధాంతిక నిబద్ధతను కనపరిచారని ఆయన వివరించారు. ఏవి వర్మ



భౌతిక దేహాన్ని శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలకు అప్పజెప్పనున్నామని పేర్కొన్నారు. ఏవి వర్మ అంతిమయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్, మూలం రమేష్ లతోపాటు జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఏవి వర్మ మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, తెలంగాణ సిపిఎం రాష్ట్ర నేత పి. సోమయ్య, గుంటూరు జిల్లా సిపిఎం కార్యదర్శి కే నేతాజీ, నగర కార్యదర్శి నళినీకాంత్ తదితరులు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

**ఏవి వర్మకు ఘనంగా నివాళి**

అవనిగడ్డ వీర వర్మకు పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఎం కార్యాలయం వద్ద ఏవి వర్మ భౌతికకాయాన్ని పార్టీ కార్యకర్తలు ప్రజల సందర్శనార్థం ఉంచారు. మాజీ కేంద్రమంత్రి చింతామోహన్, సీనియర్ పాత్రికేయులు రాఘవ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వి. గంగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. హేమలత, సిపిఎం నగర కార్యదర్శి కే. వేణుగోపాల్, మాధవ్ కృష్ణ బుజ్జి, ఎం. నాగార్జున జి. వెంకటేశం, గుణశేఖర్, బాలాజీ, చిన్నా, జయంతి, ఎన్.డి. శీను, నరేంద్ర, అర్జున్ ఎలక్ట్రికల్స్ అధినేత పగడాల అర్జున్, ఎన్. ఆదిశేషారెడ్డి, కోడూరుచంద్ర, వెంకటేష్ లతోపాటు వర్మ కుమార్తెలు అవనిగడ్డ కళ్యాణి అవనిగడ్డ వనజ అవనిగడ్డ పద్మజ తదితరులు పుష్పాంజలి ఘటిస్తూ ఘనంగా నివాళులర్పించారు.

# భక్తి శ్రద్దలతో భోగి పండుగ వేడుకలు

**తంబళ్లపల్లి–ఆంధ్రనాడు, జనవరి 14:**తెలుగువారి సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ మొదటి రోజైన భోగి పండుగను బుధవారం మండల ప్రజలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. బుధవారంతెల్లవారుజాము నుంచే పెద్దలు, యువత,పిల్లలు ఇళ్ల ముందు వీదుల్లో భోగి మంటలు



వేశారు.మంటల్లో పాత వస్తువులను వేసి అహుతి చేసి కొత్తధనాన్ని ఆహ్వానించారు.తమ కష్టాలతో పాటు కీడు తొలగిపోయి భోగ భాగ్యాలు కలగాలని అగ్ని దేవుడిని(భోగేశ్వర స్వామి) కోరుకున్నారు.మహిళలు ఇళ్ల ముంగిళ్లలో రంగు రంగుల ముగ్గులు వేసి మధ్యలో గోబ్బెమ్మలను పూలతో అలంకరించి పూజలు చేశారు.

# కనుమ పండుగ రోజు సర్పంచ్ ఆలోచనకు ఫిదా...

- ఐదుగ్రామాల మహిళలు
- ఎం.కొత్తూరు పంచాయితీలో ముగ్గుల పోటీలు...మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు.... గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం....ఆర్ ఎస్ ఎస్ స్టేట్ కన్వీనర్ జనార్దన్ రాజు
- సంక్రాంతి సంస్కృతిని ముగ్గుల రూపంలో ప్రదర్శన









**బైరెడ్డిపల్లి–ఆంధ్రనాడు,జనవరి14:**

మారు మూల గ్రామంలో ముగ్గుల పోటీలు,ఎంతో ఆశక్తితో నడుం బిగించిన నాలుగు గ్రామాల మహిళలు.హింస సంస్కృతి వద్దు ఆశక్తిగా ముగ్గులే ముద్దు అన్న కోణంలో పదుల సంఖ్యలో మహిళలు పాల్గొని గ్రామాన్ని రంగుల మయం చేశారు. వివరాల్లోకి వెళ్ళితే బైరెడ్డిపల్లి మండలంలోని ఎం.కొత్తూరు గ్రామ పంచాయితీలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి యాదవ్ ఆలోచన దృక్పథంతో ఎన్నడూ లేని విధంగా ఈ ఏటా సంక్రాంతి పండుగ పర్వదినాన కనుమ పండుగ రోజు ఈ పంచాయితీలో మారు మూల గ్రామమైన ముని పల్లి గ్రామ పురవీధుల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఐదు గ్రామాలకు చెందిన మహిళలు సుమారు 150 మంది పై చిలుకు పాల్గొని, సంక్రాంతి సంస్కృతికి సంబంధించిన ముగ్గులలో ముఖ్యంగా గీతల ముగ్గులు, చుక్కల ముగ్గులు , కలగలిపి వేసే ముగ్గులు , రథం ముగ్గు, మెలికల ముగ్గులు, పడి ముగ్గులు, మరియు నక్షత్ర/గ్రహాల నమూనాలతో ప్రకృతిని, సూర్యుడిని, లక్ష్మీదేవిని ఆహ్వానిస్తూ, క్రిమికీటకాల నివారణకు వేసే ముగ్గులు రంగు రంగు అద్దకాలతో అలరించారు.బాగా ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ అంటే అందరికి గుర్తొచ్చేది జల్లికట్టు (పశువులకు పంధ్యాలు), భోగి మంటలు వేయడం ఇలా గుర్తొస్తాయి..ఈ సంస్కృతి లో మొదటి సంస్కృతి అయిన పశువుల పంద్యాలను పక్కన పెట్టి ముగ్గుల పోటీలు పెట్టి గృహిణికి కావాల్సిన బహుమతులిస్తే సంతోష పడతారని ఈ క్రమాన్ని ఆలోచించి, ఒక్కరోజు మునుపే ఐదు గ్రామాలైనా మునీపల్లి, సనీపల్లి, ఎం.కొత్తూరు ,రామసముద్రం, కార్వేట్ రామనగరం వంటి గ్రామాల్లో ముందస్తుగా సమాచారం ఇచ్చి,అతని చిన్న నాటి స్నేహితుడైన జనార్దన్ రాజు ఆర్ ఎస్ ఎస్ విభాగంలో ఉన్నత స్థానాన్ని అధిరోహిస్తున్న వారిని ఈ పంచాయితీకి ఆహ్వానం పలికి, ధూష్యాలవ కప్పి ముగ్గుల పోటీలకు జడ్జ్‌గా బాధ్యత అప్పగించి, గెలుపొందిన వారికి బహుమతులు ఇతని చేతుల మీదగా ప్రధానం చేపించారు.

మొదటి బహుమతి కుక్కర్ రూ.7 వేలు, రెండవ బహుమతి డిన్నర్ సెట్ రూ.5 వేలు, మూడవ బహుమతి హాట్ బాక్స్ రూ.4 వేలు ఇలా చివరిలో పాల్గొన్న మహిళలందరికి స్వీట్స్,ప్లేట్స్ అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలైనా కుమార్ రెడ్డి,రెడ్డెప్ప రెడ్డి,ఐదు గ్రామాలకు సమందించిన ప్రజలు పాల్గొన్నారు.

# అనుపల్లెలో అలరించిన పశువుల పండుగ

## - రంకేసిన కోడెగిత్తలు ....పట్టుకోలేక కింద పడ్డ యువకులు

**రామచంద్రాపురం–ఆంధ్రనాడు,జనవరి 14 :** భోగి పండుగ సందర్భంగా కోడె గిత్తలు రంకెలేసి పరుగులు తీయంగా, వాటిని నిలువరించి పట్టుకోలేక యువకులు కిందపడి బెంబేలెత్తారు. వివరాలకెళితే ఇలా ఉన్నాయి రామచంద్రాపురం మండలం అనుపల్లె గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా భోగి పండుగ సందర్భంగా బుధవారం పశువుల పండుగను ఎంత జల్లికట్టును ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. గ్రామంలో వున్న ఆవులు, కోడె గిత్తలతో పాటు వివిధ గ్రామాల నుంచి చురుకుగా పరిగెత్త గలిగే కోడెలను తీసుకొని వచ్చారు. దొడ్లలో నిలువరించారు.ముందుగా సిద్దం చేసుకున్న చెక్క పలకలు,కొత్త బట్టలను నడి వీధి గంగమ్మ వద్ద పెట్టి పశువుల కాపరులు పూజలు చేసారు.

ఆవులకు,కోడె గిత్తల కొమ్ములకు చెక్క పలకలను, కొత్తబట్టలను కట్టి డప్పులతో బెదిరిస్తూ వీధులలో తరిమారు. ఒకచోట నీళ్లు పోసి అల్లి నిర్ణయించారు.పశువులను నిలువరించటానికి







చుట్టుపక్కల ప్రదేశాల నుంచి వందలాది మంది యువత తరలివచ్చారు.పశువులను నిలువరించే క్రమంలో కొందరికి చిన్నపాటి గాయాలయ్యాయి.కొందరు పశువులను నిలువరించి చెక్క పలుకులు సొంతం చేసుకుని కేరింతలు కొట్టారు. గాయాలైన వారికి గ్రామంలోని ప్రథమ చికిత్స అందించారు. పశువుల పండగను తిలకించటానికి వచ్చిన వారందరికీ నిర్వహకులు భోజన సదుపాయాలు కల్పించారు.రామచంద్రాపురం ఎస్ఐ భక్తవత్సలం ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# భోగి మంటల్లో జీవోలు కాదు వైసీపీ అబద్ధాలే కాలాయి

## - మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

**శాంతిపురం – ఆంధ్రనాడు,జనవరి 14:** భోగి పండగ రోజున ప్రజలకు మేలు చేసే ప్రభుత్వ జీవోలను మంటల్లో దహనం చేయడం వైసీపీ రాజకీయ నిరాశకు నిదర్శనం... ఇది ప్రజాస్వామ్య నిరసన కాదు, ప్రజా మనోభావాలకు అవమానం అని టీడీపీ అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. జీవోలను కాల్చడం కాదు,వైసీపీ అబద్ధాలు,



వైఫల్యాలే ఆ మంటల్లో కాలుతున్నాయి అన్నారు.మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌కు అప్పగిస్తున్నామన్నది వైసీపీ సృష్టించిన తప్పుడు ప్రచారం.ఐదేళ్లు పూర్తి చేయలేని మెడికల్ కాలేజీలపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు.ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తే దాన్ని ప్రైవేటీకరణ అంటారా? అని ప్రశ్నించారు.వైసీపీ పాలనలో వైద్య వ్యవస్థ కుప్పకూలింది అని ఇప్పుడు మార్పులు కనిపిస్తే అరాచకం అంటున్నారు.సంక్రాంతి శోభ లేదనడం ప్రజల ఆనందంపై దాడి చేయడమే.అధికారం లేకే వైసీపీకి ఆందోళనలు ప్రజల కోసం కాదు.కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అదే వైసీపీకి మంటగా మారింది.జీవోలు కాల్చొచ్చు కానీ ప్రజల నిజం కాలిపోదు అన్నారు.

# రాళ్ళబూదూగురులో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**శాంతిపురం – ఆంధ్రనాడు,జనవరి 14:** రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సాయిరాం యూత్ సహాయ సహకారాలతో గ్రామంలో బుధవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.మహిళలు ముగ్గుల పోటీలలో ఉల్లాసంగా ఉత్సాహంగా పండగ వాతావరణం లో వివిధ రకాల ముగ్గులను వేశారు.ముగ్గుల పోటీలు ఎంపికలో ప్రేమ మొదటి బహుమతి,నాగమణి రెండో బహుమతి, కృష్ణవేణి మూడో బహుమతి, గీతిక లకు నాలుగవ బహుమతి, ఐదవ బహుమతి లావణ్య లను న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసి బహుమతులను అందించారు.అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ మురుగేష్,రెస్కో డైరెక్టర్ బసవరాజు,ఎస్సై నరేష్, పంచాయతీ కార్యదర్శి కే వై శివ శంకరయ్య, మాజీ సర్పంచ్ చెంగారెడ్డి, నాయకులు వాజిద్, కుమార్, రామప్ప, గోపినాథ్, నారాయణ,రఘుపతి,ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ మరియు సాయిరాం యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# మల్లయ్య కొండ పశువులకు పశు గ్రాసం వితరణ

**తంబళ్లపల్లి-ఆంధ్రనాడు, జనవరి 14:**



తంబళ్లపల్లికి సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లయ్యకొండ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం గోవులకు భక్తులు ఒక ట్రాక్టర్ లోడు వేరుశెనగ కట్టెను వితరణ చేశారు. మల్లయ్యకొండ దేవస్థానానికి భక్తులు గోదానం చేయడం పరిపాటి.సంక్రాంతి పండుగ సందర్భంగా దేవస్థానం గోవులకు తంబళ్లపల్లికి చెందిన రైతులు ధనుంజయ రెడ్డి, శేఖర్ రెడ్డి ఒక ట్రాక్టర్ లోడు వేరుశెనగ కట్టెను బుధవారం మల్లయ్యకొండ పైకి తీసుకువెళ్లి ఆలయ అధికారులకు అందజేశారు.ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు, స్థానిక రైతులు వారి దాతృత్వాన్ని అభినందించారు.

# కోడి పందెం స్థావరాలపై పోలీసులు దాడులు

## -11మంది అరెస్టు..రూ. 5900 నగదు స్వాధీనం

**తంబళ్లపల్లి-ఆంధ్రనాడు, జనవరి 14:**



తంబళ్లపల్లి మండలం జుంజురుపెంటలో కోడి పందేల స్థావరంపై దాడులు నిర్వహించి 11మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు..తంబళ్లపల్లి మండలం జుంజురుపెంట గ్రామానికి సమీపంలో చిన్న మూలకుంట చెరువు వద్ద కోడి పందేలు నిర్వహిస్తున్నట్టు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు.ఈ దాడులలో కోడి పందేలు ఆడుతున్న 11మందిని పట్టుకుని వారి నుంచి రూ. 5900 నగదు,5సెల్ ఫోన్లు,4కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.పట్టుబడిన వ్యక్తులపై ఏపి గేమింగ్ యాక్ట్ 9(2)ప్రకారం కేసు నమోదు చేసినట్టు తెలిపారు.గ్రామాల్లో కోడి పందేలు ఆడినా, నిర్వహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# డీఏ బకాయిల చెల్లింపులపై స్పష్టత ఇవ్వాలి

**పలమనేరు- ఆంధ్రనాడు, జనవరి 14:**




రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా ఒక విడత డి.ఎ.బకాయిలు చెల్లింపుకు నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించింది.అయితే జరిగిన చెల్లంపులలో అనేక వ్యత్యాసాలు చోటుచేసుకున్నాయి.వాటిపై స్పష్టత ఇచ్చి అందరికీ చెల్లింపులు చేయాలని వైఎస్ఆర్ సీపీ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ ల విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్.సోమచంద్రారెడ్డి డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ జి.ఓ.నెం. 14 తేది 29-01-2019 ప్రకారం 01.07.2018 నుండి 31.12.2020 వరకు మూడు వాయిదాలలో 30 నెలలకు బకాయిలు చెల్లించాల్సి వుందన్నారు.అదే విధంగా జి.ఓ.నెంబర్ 51 తేదీ 31-07-2021 ప్రకారం మరో మూడు వాయిదాలలో 30 నెలలకు బకాయిలు చెల్లించాలన్నారు. ఈ రెండు జి.ఓ.లు ప్రకారశీ ఆరు వాయిదా లలో చెల్లించాల్సి వుందన్నారు.అయితే నేడు రకరకాలుగా రెండు,మూడు,నాలుగు, ఆరు వాయిదాలలో కొందరికి చెల్లించారన్నారు.ఇందులో సిఎఫ్ఎంఎస్ అధికారుల తప్పిదమా? ఉప ఖజానా అధికారుల నిర్లక్ష్యమా తెలియడం లేదన్నారు.విభాగాల బిల్లులు సమర్పించే అధికారుల తప్పిదమా? తేల్చాలన్నారు.వీటిపై విచారణ చేపట్టి అందరికీ ఒకేలా బిల్లులు పూర్తి వాయిదాలలో చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు.

# గో సంరక్షణ ట్రస్ట్‌కు రూ.లక్ష నూటపదార్లు విరాళం

### - ఐరాల మండల అధ్యక్షుడు గంగారాపు హరిబాబు నాయుడు కుటుంబ సభ్యులు

**కాణిపాకం- ఆంధ్రనాడు, జనవరి 14:**



కాణిపాక గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం .కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం 1,00,116 రూపాయలు, దాత ఐరాల మండలం మండల అధ్యక్షుడు గం గారపు హరిబాబు నాయుడు, వారి కుటుంబ సభ్యులు, కస్తూరి నాయుడు పల్లి, వై.యస్ గెట్, ఐరాల మండలం వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి,తదితరులు ఉన్నారు.

# గణనాధుని సేవలో పారిశ్రామికవేత్త పూజారి మోహన్ రెడ్డి

**కాణిపాకం- ఆంధ్రనాడు, జనవరి 14:** కాణిపాక స్వామివారి దర్శించుకున్న పూజారి మోహన్ రెడ్డి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న పరిశ్రమటివేత్త, పృధ్వి హీరో సమస్త వ్యవస్థాపకులు పూజారి మోహన్ రెడ్డి, అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు, ఈ కార్యక్రమంలో మూర్తి, భాను, ప్రసాద్, తదితరులు ఉన్నారు.



## మన పండుగలు

# సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకలు

**- ఎం ఎస్ ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ చిన్నబాబు**
**- కమ్మపల్లిలో అంగరంగ వైభవంగా వూరంతా సంక్రాంతి సంబరాలు**



**రామచంద్రాపురం-ఆంధ్రనాడు,జనవరి14:** పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మద్య తరహా పరిశ్రమల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ నల్లపనేని చినబాబు అన్నారు.రామచంద్రాపురం మండలం, కమ్మపల్లి గ్రామంలో వూరంతా సంక్రాంతి మొదటి రోజైన భోగి పండుగ సందర్భంగా అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలను బుధవారం గ్రామ స్థులతో కలిసి చినబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనుమరుగు అవుతున్న మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడి, మరుగున పడిపోకుండాభావితరాలకు అందించాలని చెప్పారు. మమతాను రాగాలు మరిచిపోయి యాంత్రి కంగా కాలం గడిపేస్తున్న ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలఅబశ్రీశ్రీని, ఆయన తెలిపారు. మన కట్టు బొట్టు మన సాంప్రదాయం మన సంస్కృతి మన ఉన్నతత్వాన్ని తెలియజేస్తాయని వివరించారు. గ్రామంలో అందరూ తెలుగుదనం ఉట్టిపడేలా సాం ప్రదాయ దుస్తులను ధరించి భోగి మంటలు , గుబ్బి ల్లాటలు కోలాటాలు, గంగిరెద్దులు విన్యాసాలు, హరి దాసు సంకీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. ఇపచపటితరం ఇఃచుమించు మరిచిపోతున్న ఎరుకలసాని వేషం వేయించి సోది చెప్పించుకోవడంతో ఆ కళకు జీవం పోసారు. యాంత్రీకరణతో మరుగున పడిపోయిన రాగలరాయి,రోలు,రోకలు , కుదురు వంటి వాటిని



ఎలా ఉపయోగించాలో భావితరాల చిన్నారులకు అనుభవ పూర్వకంగా తెలిపారు. చక్కటి జానపదాలతో గొబ్బెమ్మలను ఆడుతూ పాడటం అందర్నీ ఆకట్టుకున్నాయి. అందరూ ఒకచోట ఆప్యాయతలు అనురాగాలు కలగలిపినట్లుగా సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. పదహారణాల తెలుగుదనంతో అమ్మాయిలు కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచారు. విదేశాలలో స్థిరపడిన ఎన్నారైలు సంక్రాంతి పం డుగకు సొంత గ్రామానికి చేరుకొని వూరంతా సంక్రాంతి సంబరాలలో పాల్గొనటం ఆనందదాయకం. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్ నీలకంట చౌదరి, సురేష్ నాయుడు, మధు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



## మరుగున పడిపోతున్న

# కళాకారులను మనవళ్లకు పరిచయం

**- కంప్యూటర్ యుగం పిల్లలకు పాత తరాన్ని బోధింపజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

చంద్రగిరి -ఆంధ్ర నాడు,జనవరి 14: మరుగున పడిపోతతో పడిపోతున్న పాతతరం కళలను, కళా కారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ భవిష్యత్తు తరమైన మనవళ్ళకు పరిచయం చేసిన సన్నివేశాలు బుధవారం చోటు చేసు కున్నాయి. నారా నందమూరి కుటుంబాలు సంక్రాంతి సంబరాలు జరుపుకోవడానికి చంద్రగిరి మండలంలోని నారావారి పల్లికి చేరుకోవటం అందరికీ విధితమే.... భోగి పండుగ సందర్భంగా బుధవారం పాత తరం నాటి కళాకారులైన గంగిరెద్దులు , హరిదాసులు , గొబ్బెమ్మలు వంటివారిని నారావారిపల్లి లోని స్వగృహానికి ఆహ్వానించారు హరిదాసులు పాటలు పాడుతూ ఇంటి ముందరకు రాగా వారిని ఇంటి లోపలికి పిలిచి చంద్రబాబు నాయుడు తన మనవళ్లకు వారికి చూపించి వారిని గురించి వివరించారు.వారితో కలిసి ఫోటోలు తీయించారు. మంగళ వాయిద్యాల తో గంగిరెద్దులను ఆడించటం వాటిని పట్టుకుని సరదా తీర్చుకోవటం వంటి చక్కటి



ఫోటోలను కూడా తీయించారు. గొబ్బెమ్మలు ఆటలాడే వారిని చూపించి వారితో చక్కటి గొబ్బెమ్మ పాటలను పాడించి పిల్లలకు వినిపించారు. ఈ కళలను గురించి వివరించారు వాటి ప్రాముఖ్యతను గురించి తెలిపారు.. కొత్త కొత్త వాహనాల దాటికి తట్టుకోనలేక మరుగున పడిపోతున్న ఎడ్లబండ్లను చక్కగా అలంకరించి వాటికి పసుపు రంగు బెలూన్లను కట్టి ఎడ్ల బండ్ల పైన మనవడు దేవాన్షుతోపాటు బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని ఎంపీ భరత్ కుమార్ ల పిల్లలను కూడా అందులో ఎక్కించి రెండు మూడు సార్లు అటు ఇటు తిప్పారు. పిల్లలు ఎద్దుల బండిలో తిరుగుతూ అందరికీ చేతులు ఊపుతూ అందరికీ అభివాదం చేశారు. అనంతరం ఎదల బండి నుంచి కిందకు దిగి అందరితో కరచాలనం చేస్తూ మురిసిపోయారు. ఆధునిక యుగంలోని పిల్లలకు ఈ విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాతతరం పాత తరంకు చెందిన కళలను, కళాకారులను, పరిచయం చేయటం ఎంతో అభినంద నీయమని అభిమానులు చెప్పుకుంటూ ఉండటం కొస మెరుపు.



## ట్రాఫిక్ సమస్య పేరుతో పేదల పొట్టకొట్టొద్దు

# బెంగళూరు బస్టాండ్ యధతథంగా కొనసాగాలి

**- నిరుపేదల జీవనోపాధిపై ప్రభావం చూపే ప్రమాదం**
**- వైకాపా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షమీమ్ అస్లాం డిమాండ్**




**మదనపల్లి -ఆంధ్రనాడు, జనవరి 14:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం నడిబొడ్డున ఉన్నటువంటి బెంగళూరు బస్టాండును టిప్పు సుల్తాన్ మైదానంలోకి మారిస్తే చూస్తూ ఊరుకోమని,ఈ నిర్ణయం మైనార్టీలకు ఆమోదయోగ్యం కాదని వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,ఏపీఎండిసి మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం డిమాండ్ చేశారు.బుధవారం బెంగళూరు బస్టాండ్ నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైసీపీ నాయకులతో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా షమీమ్ అస్లాం మాట్లాడుతూ బెంగళూరు బస్టాండును ఉన్నఫలంగా టిప్పు సుల్తాన్ మైదానంలోకి మారిస్తే ముస్లింల మనోభావాలు దెబ్బతింటాయన్నారు.వక్ఫ్ భూములకి రక్షణ కరువవుతుందన్నారు.ఇటీవల కాలంలో ఇక్కడ ప్రైవేటు వెహికల్స్ పెట్టడం, ఎగ్జిబిషన్స్, సర్కస్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వచ్చిన ఆదాయం ఎవరికి చేరుతోందని ఆమె ప్రశ్నించారు.అంతేకాకుండా బీటీ కళాశాల వంటి చారిత్రాత్మక కళాశాలలను కార్యాలయాలకు కేటా యించడం బాధాకరమన్నారు. కలెక్టర్, ఎస్పీలకు తాము ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని మదనపల్లి పట్టణ పట్టణ పరిసరాలలో వందలాది ఎకరాలు కబ్జాలకు గురయ్యాయని, వాటిని కాపాడి అందులో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనంతరం వైస్ చైర్మన్ నూర్ అజాం,కౌన్సిలర్ బిఏ ఖాజాలు మాట్లాడుతూ బెంగళూరు బస్టాండు మదనపల్లికి హృదయం లాంటిదన్నారు.ఈ ప్రాంతానికి ఎంతో చరిత్ర ఉందని,దాదాపు 5000 మంది సామాన్య ప్రజలు చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఇక్కడ జీవనం సాగిస్తున్నారన్నారు.మదనపల్లి జిల్లా కేంద్రం కావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీస్ అధికారులు ఈనెల 16వ తేదీ నుండి బెంగళూరు బస్టాండ్ మారుస్తున్నట్లు తెలిపారన్నారు.జిల్లా కేంద్రం ఏర్పాటును తాము స్వాగతిస్తున్నామని,అయితే ట్రాఫిక్ సమస్య పేరుతో బెంగళూరు బస్టాండ్ మరోచోటికి తరలిస్తే ఇబ్బందులు తప్పవన్నారు.బెంగళూరు నగరం ఎంతో అభివృద్ధి చెందిందని నడిబొడ్డున ఉన్నటువంటి కలాశ్యపాళ్యం బస్టాండుని అక్కడే ఉంచిన విషయాన్ని గుర్తుచేశారు.బెంగళూరు బస్టాండులో 70 శాతం మంది మైనార్టీలు,30 మైనార్టీ యేతరులు పూలు,పండ్లు,కూరగాయలు టిఫిన్ సెంటర్లు వంటి వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని,బెంగళూరు బస్టాండ్ మరోచోటికి తరలిస్తే వారి జీవనోపాధిపై ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

దీనిపై స్థానిక ఎమ్మెల్యే,జిల్లా అధికారులు ఆలోచించి బెంగళూరు బస్టాండ్ మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే వైఎస్ఆర్సిపి ఇక్కడ వ్యాపారుల తరఫున ప్రజల తరఫున పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ షబానా,పాల్ చంద్రశేఖర్,మహమ్మద్ రఫీ,వినుతా భాయి,స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

## ధాత్రి ఆనంద నిలయంలో

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా
- ఘనస్వాగతం పలికిన డాక్టర్ స్వాతి చక్రపాణి





**మదనపల్లి –ఆంధ్రనాడు, జనవరి 14:** ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ఆనంద నిలయం వృద్ధాశ్రమం నందు బుధవారం సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సంబరాలకు మదన పల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు.ముందుగా భోగి మంటతో కార్యక్రమాన్ని ప్రారంభించి,వృద్ధులతో ఆనం దంగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ పర్వదినాలు భారతదేశ సంస్కృతి, సాంప్ర దాయాల విశిష్టతను చాటుతున్నాయన్నారు. ము ఖ్యంగా ధాత్రి ఆనంద నిలయంలో అన్ని పర్వదినాల నిర్వహించి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆనంద నిల యం అలసిన వృద్ధ జీవితాల ప్రేమాలయమని, వ్యవస్థాపకులు స్వాతి చక్రపాణి చూపిస్తున్న ఆప్యాయత వారికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.హిందూ పర్వదినాలలో సంక్రాంతి పండుగ ఎంతో ముఖ్య మైందన్నారు. మూడు రోజులపాటు భోగి,మకర సంక్రాతి, కనుమలను నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. వృద్ధుల ఆలనా పాలన చూస్తున్న స్వాతి చక్రపాణి సేవలను ప్రశంసించారు. భవిష్యత్తులో ఆనంద నిలయం అభివృద్ధికి తనవంతు సహాయ,సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం స్వాతి చక్రపాణి మాట్లాడుతూ.... తమ ఆహ్వానం మేరకు సంక్రాంతికి సంబరాలకు హాజరైన ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దాతల సహకారంతో ధాత్రి ఫౌండేషన్, ఆనంద నిలయం ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని,ఈ ఏడాది రెట్టించిన ఉత్సాహంతో కార్యక్రమాలు చేపడుతామని స్పష్టం చేశారు.తమ సంస్థ సేవా కార్యక్రమాలలో దాతలు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆనంద నిలయంలోని వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ చౌదరి, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి మరియు ఆనంద నిలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలి

### - ఆర్టీసీ డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి



**మదనపల్లి –ఆంధ్రనాడు, జనవరి 14:** ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని ఆర్టీసీ డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలకు పర్వదినాలు అద్దం పడుతాయన్నారు. ముఖ్యంగా సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకోవడం ఆనవాతీ అన్నారు.మూడురోజులపాటు భోగి,మకర సంక్రాంతి,కనుమలని సందడిగా జరుపుకుంటారని, గొబ్బెమ్మలు,రంగవల్లులు,పతంగులు,హరిదాసు కీర్తనలతో పల్లె సీమల పులకిస్తాయన్నారు. ధాన్యం ఇంటికి చేరిన వేళ రైతన్నల ఇంట సిరిసంపదలు వెల్లివిరి స్తాయన్నారు. మదనపల్లి ప్రాంతంలో అన్నిమతాల ప్రజలు ఐకమత్యంగా పర్వదినాలు జరుపుకుంటూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో, ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలనలో మదనపల్లి నియోజకవర్గం సుభిక్షంగా మారాలని ఆకాంక్షించారు.

## ఉపాధి కార్మికులకు హానికరమైన విబిజి రాంజీ-2025 చట్టం రద్దు చేయాలి

### - సీపీఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు డిమాండ్

**మదనపల్లి –ఆంధ్రనాడు, జనవరి 14:** ఉపాధి హామీ కార్మికుల జీవనాధారాన్ని దెబ్బతీసే విబిజి రాంజీ--2025 పేరుతో తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన భోగిమంటల వద్ద ఉపాధి హామీ కొత్త జీవో చట్టం కాపీలను దగ్ధం చేస్తూ నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.. 2005లో వామపక్షాల ఒత్తిడితో ఆనాటి యూపీఏ ప్రభుత్వం వలసలను అరికట్టే ఉద్దేశంతో ఉపాధి హామీ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పంట కాలువలు,చెరువుల పూడికతీత,బీడు భూములను సాగులోకి తీసుకు రావడం వంటి అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. గ్రామాల్లోని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం ఒక వరంలాంటిదని అన్నారు. అయితే ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా విబిజి రాంజీ--2025 పేరుతో సవరణలు తీసుకువచ్చిందని ఆయన విమర్శించారు.నూతన చట్టాల వల్ల కేంద్ర ప్రభుత్వం తన వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించి, రాష్ట్రాలపై భారం మోపుతూ 10 శాతం నుంచి 40 శాతానికి పెంచిందని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి కుటుంబానికి 200 రోజులు పని కల్పించాలని, కూలీని రోజుకు రూ.600కు పెంచాలని,పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని,అలాగే వంద రోజులు పని చేసిన కూలీలకు పనిముట్లు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం,ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాసులు, పుల్లయ్య,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేను సన్మానించిన లక్ష్మీనగర్ కాలనీ వాసులు



**పలమనేరు– ఆంధ్రనాడు, జనవరి 14:** స్థానిక పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు లక్ష్మీనగర్ కాలనీ లిటిల్ ఏంజిల్స్ స్కూల్ ఏరియా వాసులు శాసన సభ్యులు ఎన్.అమరనాథ్ రెడ్డిని బుధవారం కలసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయనకు ఆత్మీయ పలకరింపులతో బొకేలు అందించి దుషాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. కాలనీ వాసులు మాట్లాడుతూ.... తమ కాలనీలో అనేక సమస్యలతో పాటు ప్రధానంగా మౌళిక వసతులు ఇప్పటివరకు కల్పించక పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని చెబుతూ వ్రాతమూలకంగా వినతిని ఎంఎల్ఏ దృష్టికి తీసుకొచ్చారు.దీంతో ఆయన సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకొంటానని స్పష్టమైన హామీ ఇచ్చారు. కాలనీ వాసులకు తగిన న్యాయం చేయడానికి సిద్ధంగా వున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సెంథిల్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.ఆర్.కుమార్, కోశాధికారి గుణశేఖర్ నాయుడు, యువత అధ్యక్షకార్యదర్శిలు శ్రీనివాసులు, యుగంధర్, సభ్యులు హరిప్రసాద్, శివమోహన్, జిలానీ భాష,ఆనంద్, సుబ్రమణ్యం (డ్రాయింగ్ మాస్టర్) సుధాకర్, భాస్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

### - మోతుకూరి సోమశేఖర్ నాయుడు



**ఐరాల– ఆంధ్రనాడు, జనవరి 14:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి మోతుకూరి సోమశేఖర్ నాయుడు. ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు లోకేష్ బాబు, పాలనలో ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని, రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్నదని తెలియజేశారు, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగరీత్యా అభివృద్ధి ఉంటుందని తెలిపారు, కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నానని తెలియజేశారు.

## ముద్దన పల్లిలో వాలీబాల్ పోటీలు

**రామకుప్పం– ఆంధ్రనాడు, జనవరి 14:** రామ కుప్పం మండలం ముద్దనపల్లిగ్రామంలో ఈనెల 17 నుంచి 19 వరకు వాలీబాల్ ఆటలు పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు రామకుప్పం మండలంకు సంబంధించిన క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని పాల్గొని వారికి ప్రవేశరుసు 799 నిర్ణయించామన్నారు గెలుపొందిన వారికి ఆకర్షణీయమైన బహుమతులు ఉన్నాయని పేర్కొన్నారు వాలీబాల్ పోటీలో పాల్గొనేవారు కచ్చితంగా ఆధార్ కార్డు తీసుకొని రావాలని తెలిపారు.


## వైభవంగా గోదాదేవి గ్రామోత్సవం

### - కాణిపాకం చెందిన ధనంజయ యాదవ్ కుటుంబ సభ్యులు



**కాణిపాకం– ఆంధ్రనాడు, జనవరి 14:** వైభవంగా గోదాదేవి గ్రామోత్సవం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజ స్వామి వారి ఆలయం నందు బుధవారం భోగి పండుగ సందర్భంగా ఉదయం వైభవంగా గోదాదేవి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా కాణిపాకంకీ చెందిన ధనంజయ యాదవ్ వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు, తరువాత వరదరాజ స్వామి వారి ఆలయం నందు దేవస్థానం ఆధ్వర్యంలో వైభవంగా గోదాదేవి కళ్యాణం, నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు, పరిసర ప్రాంత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. స్వామి వారి కార్యక్రమం భక్తులు తిలకించారు.

## మన్యం జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన పూతలపట్టు ఎమ్మెల్యే




**ఐరాల– ఆంధ్రనాడు, జనవరి 14:** ఐరాల మండలం, వెంగంపల్లిలో అభినందన సభ నిర్వహించిన పూతలపట్టు శాసనసభ్యులు మండల నాయకులు, గ్రామస్తులు బంధుమిత్రులు. పూతలపట్టు నియోజకవర్గ తవణంపల్లి మండలం వెంగంపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, ఐఏఎస్ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గా నియమితులు అయినందున వెంగంపల్లి గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభలో పాల్గొని కలెక్టర్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ . అనంతరం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ప్రసాదాలను కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి కి అందజేసిన పూతలపట్టు శాసనసభ్యులు.ఈ కార్యక్రమంలో తవణంపల్లి వెంకటేష్ చౌదరి,ఐరాల మండల అధ్యక్షులు గంగారాపు హరిబాబు నాయుడు,బంగారుపాళ్యం ఏఎంసీ చైర్మన్ భాస్కర్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ ప్రవీణ్ నాయుడు, తెలుగుయువత అధ్యక్షులు గోపి యాదవ్,అరగొండ సింగల్ విండో అధ్యక్షులు రంజిత్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు :ఎస్ఐ జయశ్రీ



**ఐరాల – ఆంధ్రనాడు, జనవరి 14:** కోడి పంద్యాలు నిర్వహిస్తే వారిపై జంతు హింస నిరోధక చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఐరాల ఎస్సై జయశ్రీ హెచ్చరించారు. ఐరాల పోలీస్ స్టేషన్లో ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడైనా కోడి పంద్యాలు, పేకాట, నిర్వహిస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని . కోడి పంద్యాలు నిర్వహణకు తోటలు స్థలాలు ఇస్తే సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఇప్పటికే గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించ మన్నారు. ఎక్కడైనా కోడి పందాలు జూదం నిర్వహిస్తున్నట్లు తెలిస్తే తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం అందించిన వారి వివరాలు గోపింగా ఉంచుతామని తెలిపిన ఐరాల ఎస్ ఐ జయశ్రీ. ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో సంక్రాంతి పండుగ బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని తెలియజేశారు.

## క్షత్రియ కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**పీలేరు– ఆంధ్రనాడు, జనవరి 14:** పీలేరు గ్రామం తిరుపతి రోడ్డు నందు చేనేత కార్మికుల నగర్ లో వెలసిన శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణంలో తొగట వీర క్షత్రియ కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయబడినది నేత కార్మికుల ఐక్యంగా ఉండాలని కోరుకుంటూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర జాతీయ చేనేత ఐక్యవేదిక ప్రతినిధి పోలిశెట్టి సురేంద్ర, ఆలయ కమిటీ ధర్మకర్త పల్ల కృష్ణయ్య కమిటీ సభ్యులు భోజనపు శ్రీరాములు గుండ్లపల్లి రాధాకృష్ణ మోడెం చంగల్ రాయులు, భోజనం చంద్రశేఖర్ లాయర్ నిరంజన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రయాణ సమయం కూడా

# పని గంటల్లోనే ...



ఫిల్మ్ ఇండిస్ట్రీలో పని గంటల విషయంపై తాజాగా రాధికా ఆప్టే మాట్లాడారు. ఇటీవల ఆమె ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ .. 'వారం రోజుల పాటు నా బిడ్డను చూడకుండా ఉండటం నాకు సాధ్యం కాదు. అందుకే షూటింగ్ గంటలను మార్చాల్సిన అవసరం చాలా ఉంది. ఈ నిర్ణయం తీసుకునే క్రమంలో ఎన్నో వాదనలు, గొడవలను ఎదుర్కోవాల్సి వచ్చింది. కానీ ఒక నటిగా తన హక్కుల కోసం ఎంతగా పోరాడాలో తెలిసి.. ఆశ్చర్యపోయా. అలాంటప్పుడు అమ్మమ్మ నాన్నమ్మను సెట్‌కు తీసుకురమ్మని చాలామంది సలహాలు ఇస్తున్నారు, కానీ అది సరైన పరిష్కారం కాదు. మాతృత్వానికి ప్రాధాన్యత ఇవ్వడమే నాకు ముఖ్యం' అని రాధికా స్పష్టం చేశారు. ఇకపై తాను సైన్ చేసే సినిమాల విషయంలో 'రోజుకు గరిష్టంగా 12 గంటల షిఫ్ట్ మాత్రమే ఉండాలని, అందులో ప్రయాణం, మేకప్, హెయిర్, షూటింగ్ సమయం అంతా కలిపి ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఒకవేళ ప్రయాణానికే రెండు గంటలు పడితే, దానిని కూడా పని గంటలు గానే పరిగణించాలని' ఆమె వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, వీలైనంత వరకు వారానికి ఐదు రోజులు మాత్రమే పని చేస్తానని, వారపు సెలవు కచ్చితంగా ఉండాలని .. కేవలం చిన్న సినిమాల విషయంలో మాత్రమే కొన్ని మినహాయింపులు ఇస్తానని చెప్పారు. తన వృత్తిపరమైన బాధ్యతలతో పాటు బిడ్డతో గడిపే సమయానికి ఎక్కడా రాజీ పడబోనని కూడా రాధికా ఈ సందర్భంగా గట్టిగా పేర్కొన్నారు.




# అనగనగా ఒక రాజు'

## ప్రేక్షకులకు కృతజ్ఞతలు : నవీన్ పొలిశెట్టి

ఈసంక్రాంతిని నవ్వుల పండుగలా మార్చడానికి 'అనగనగా ఒక రాజు' చిత్రంతో థియేటర్లలో అడుగుపెట్టారు స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి. మూడు వరుస ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి కథనాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని.. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథనాయిక. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు.

భారీ అంచనాలతో సంక్రాంతి కానుకగా నేడు(జనవరి 14) ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'అనగనగా ఒక రాజు' చిత్రం.. మొదటి ఆట నుంచే అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. కడుపుబ్బా నవ్వించడమే కాకుండా, చివరిలో భావోద్వేగ సన్నివేశాలతో హృదయాలను హత్తుకొని.. అసలు సిసలైన పండగ సినిమాలా ఉందని 'అనగనగా ఒక రాజు' చూసిన ప్రతి ఒక్కరూ అభిప్రాయపడుతున్నారు. మొదటి షో నుంచే 'అనగనగా ఒక రాజు' సినిమాకి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండటంతో.. తాజాగా సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు తమ సంతోషాన్ని పంచుకుంది.

స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. "ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఓవర్సీస్ లో ప్రీమియర్ షోల నుంచే అద్భుతమైన స్పందన లభించింది. థియేటర్ లో ప్రతి ఒక్కరూ సినిమాని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు. నాన్ స్టాప్ ఎంటర్టైన్మెంట్ అంటూ ప్రేక్షకుల నుంచి ఈ స్థాయి స్పందన రావడం సంతోషంగా ఉంది. ఇంకా సినిమా చూడనివారు టికెట్ బుక్ చేసుకొని వెళ్ళండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. ఈ రోజు ఉదయం హైదరాబాద్ లోని శ్రీరాములు థియేటర్ లో ప్రేక్షకులతో కలిసి సినిమా చూశాము. ఫస్ట్ హాఫ్, సెకండ్ హాఫ్ అనే తేడా లేకుండా సినిమా అంతా నవ్వుతూనే ఉన్నారు ప్రేక్షకులు. అదే సమయంలో క్లైమాక్స్ లో ఎమోషన్ కూడా బాగా వర్కౌట్ అయిందని అంటున్నారు. హాయిగా నవ్వుకుందామని వస్తే, చివరిలో కంటతడి పెట్టించారు అంటూ ఎందరో ప్రశంసిస్తున్నారు. మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ ని ఇచ్చిన ప్రేక్షకులకు పేరుపేరునా కృతజ్ఞతలు. మాకు మద్దతుగా నిలిచిన మీడియా మిత్రులకు ధన్యవాదాలు." అన్నారు. కథనాయిక మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. "మా సినిమాకి ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందన చాలా సంతోషాన్ని కలిగించింది. ఈ ఫలితం మా అందరి కష్టాన్ని మర్చిపోయేలా చేసింది. నేను పోషించిన చారులత పాత్ర బాగుందని అందరూ ప్రశంసించడం ఆనందంగా ఉంది. నటిగా ఇది ఛాలెంజింగ్ పాత్ర. మొదటిసారి ఇలాంటి క్యూట్ మాస్ కామెడీ చేశాను. సంక్రాంతి పండుగకు నేను నటించిన సినిమా విడుదలై విజయం సాధించడం నాకు మరింత ఆనందాన్ని ఇచ్చింది. అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను." అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. "అనగనగా ఒక రాజు సినిమాపై ముందు నుంచి నమ్మకంగా ఉన్నాము. ఆ నమ్మకాన్ని ప్రేక్షకులు నిజం చేశారు. అన్ని చోట్లా సినిమాకి పాజిటివ్ టాక్ వస్తోంది. ప్రేక్షకులు సినిమాలో కామెడీని ఎంత ఎంజాయ్ చేస్తున్నారో.. అంతకన్నా ఎక్కువ చివరిలో ఎమోషన్ కి కనెక్ట్ అవుతున్నారు. రానున్న రోజుల్లో థియేటర్ల సంఖ్య పెరిగే అవకాశముంది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లో భారీ వసూళ్లు వస్తాయి." అన్నారు.

చిత్రం: అనగనగా ఒక రాజు
తారాగణం: నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి
సంగీతం: మిక్కీ జె. మేయర్
దర్శకత్వం: మారి
నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య
నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్
సమర్పణ: శ్రీకర స్టూడియోస్
పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్

# డారిల్ మిచెల్ అజేయ సెంచరీ

- విల్ యంగ్ మెరుపులు
- రెండో వన్డేలో న్యూజిలాండ్ విజయం
- సిరీస్ సమం
- రాహుల్ రికార్డు శతకం వృధా



రాజ్‌కోట్: భారత్‌తో జరిగిన రెండో వన్డేలో న్యూజిలాండ్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. భారత్ విధించిన 285 పరుగులు లక్ష్యచేధనలో డారిల్ మిచెల్ (131 నాటౌట్, 117 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) శతకంతో అజేయంగా నిలవగా, విల్ యంగ్ (87; 98 బంతుల్లో 7 ఫోర్లు) అర్థ సెంచరీతో ఆకట్టుకున్నాడు. దీంతో ఈ లక్ష్యాన్ని న్యూజిలాండ్ 47.3 ఓవర్లలోనే 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఈ విజయంతో ఈ మూడు వన్డేల సిరీస్‌ను కివీస్ 1-1తో సమం చేసింది. భారత గడ్డపై భారత్‌పై వన్డేల్లో ఇంతటి భారీ లక్ష్యాన్ని చేధించడం కివీస్‌కు ఇదే మొదటిసారి. లక్ష్య చేధనలో కివీస్ ఓపెనర్లు డేవాన్ కాన్వే (16), హెన్రీ నికోల్స్ (10) త్వరగానే నిష్క్రమించినా.. తర్వాత వచ్చిన విల్ యంగ్, డారిల్ మిచెల్ మూడో వికెట్‌కు 162 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. జట్టు స్కోరు 208 పరుగుల వద్ద విల్ యంగ్ మూడో వికెట్‌గా పెవిలియన్ చేరుకున్నాడు. తరువాత క్రీజ్‌లోకి వచ్చిన గ్లెన్ ఫిలిప్స్ (32, 25 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కఅష్ణ, కుల్‌దీప్ యాదవ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. రెండో వన్డేలో విజయంతో సిరీస్‌ను కివీస్ సమం చేయడంతో చివరిది, మూడో వన్డే కీలకంగా మారింది. ఈ సిరీస్ నిర్ణయాత్మక మూడో వన్డే జనవరి 18న ఇండోర్‌లో జరగనుంది.



బుధవారం మ్యాచ్‌లో ముందుగా టాస్ ఓడిన భారత్ బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. ఒక దశలో కష్టాల్లోఉన్న భారత్‌ను కెఎల్ రాహుల్ (112; 92 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో ఆదుకున్నాడు. దీనికి ముందు ఓపెనర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (56; 53 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) వరుసగా రెండో అర్ధ శతకం చేశాడు. బ్యాటింగ్‌కు దిగిన భారత్ జట్టులో ఓపెనర్లు రోహిత్, గిల్ తొలి వికెట్‌కు 70 పరుగులు జోడించారు. రోహిత్(24 పరుగులు)ను తొలివికెట్‌గా క్రిస్టియన్ క్లార్క్ వెనక్కి పంపాడు. ఒక దశలో 99/1తో పటిష్ఠ స్థితిలో భారత్ నిలిచింది. అయితే ఈ దశలో గిల్, శ్రేయస్ అయ్యర్ (8), విరాట్ కోహ్లీ (23) వరసగా పెవిలియన్ చేరడంతో 118/4తో కష్టాల్లో పడింది. 18-27 ఓవర్ల మధ్య భారత బ్యాటర్లు ఒక్క బౌండరీ కూడా కొట్టలేదు. ఈ క్రమంలో రవీంద్ర జడేజా (27 పరుగుల)తో కలిసిరాహుల్ భారత్ ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టాడు. ఈ జోడీ ఐదో వికెట్‌కు 88 బంతుల్లో 73 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది.

అయితే ఐదో వికెట్‌గా జడేజా మైకేల్ బ్రాస్‌వెల్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన నితీశ్‌కుమార్‌రెడ్డితో జతకట్టిన.. రాహుల్ 52 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. నితీశ్ (20 పరుగులు) ఫౌక్స్ ఔట్ చేయగా.. కాసేపటికే హర్షిత్ రాణా (2)ను జేడెన్ లెనాక్స్ పెవిలియన్‌కు పంపాడు. అప్పటికి 87 పరుగులతో ఉన్న రాహుల్ జేమీసన్ వేసిన 49 ఓవర్‌లో ఫోర్, సిక్స్ కొట్టి శతకం (87 బంతుల్లో) అందుకున్నాడు. చివరి ఓవర్‌లో రాహుల్ రెండు ఫోర్లతో భారత్‌కు మొత్తంగా 12 పరుగులు లభించాయి. రాహుల్‌తో పాటు సిరాజ్ (2) అజేయంగా నిలిచాడు. ఈ సెంచరీతో కెఎల్ రాహుల్ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. న్యూజిలాండ్‌పై సెంచరీ చేసిన తొలి భారత వికెట్ కీపర్‌గా నిలిచాడు. అలాగే రాజ్‌కోట్‌లో సెంచరీ చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో క్రిస్టియన్ క్లార్క్ 3, జేమీసన్, ఫౌక్స్, జేడెన్ లెనాక్స్, మైకేల్ బ్రాస్‌వెల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అజేయ సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

## హనీ చికెన్ కర్రీ..టేస్ట్ అదుర్స్..



మనం నిత్యం చూస్తూ ఉంటాం ప్రతి ఒక్కరూ రకరకాల రుచికరమైన వంటలను తయారు చేసుకొని అరగిస్తూ ఉంటారు. ముఖ్యంగా చికెన్ అంటే చాలు లొట్టలేసుకుని లాగించేస్తారు. ఈ రోజుల్లో చిన్న నుంచి పెద్ద వరకు చికెన్ అంటే ఇష్టపడని వాళ్ళు అంటూ ఎవ్వరూ ఉండరు. అలాంటి వారి కోసమే హనీ చికెన్ తయారీతో మీ ముందుకు వచ్చాము. ఈ చక్కని వెరైటీ రిసిపిని ఊహించుకుంటేనే నోరూరుతుంది కదా? అయితే వెంటనే మీరు కూడా తయారు చేసుకోవాలిసిందే....

**హనీ చికెన్**

కావాల్సిన పదార్థాలు.. 1. కొన్నిబొన్‌లెస్ చికెన్ ముక్కలు 2. అవసరాన్ని బట్టి ఉప్పు 3. తేనె తగినంత 4. వెన్న కావలసినంత 5.తగినంత నిమ్మ రసం
6. సోయా సాస్ తగినంత

ఇప్పుడు తయారీ విధానం...

ముందుగా చికెన్ ను శుభ్రం చేసుకోవాలి. ఆ తరువాత స్టౌవ్ మీద ఒక దళసరి పాన్‌ని పెట్టుకోని నూనె వేసుకోవాలి. నూనె తగినంత వేడెక్కిన తర్వాత చికెన్ ముక్కలను వేసి 4-5 నిమిషాలు వేయించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత మీడియం మంట మీద ఇంకో పాన్‌ని తీసుకోండి. దానిలో కొద్దిగా వెన్న, తేనె వేసుకోవాలి. వెన్న అనేది పూర్తిగా కరిగిన తరువాత మంటను ఆపేయండి. ఇప్పుడు అదే పాన్‌లో కొద్దిగా నిమ్మ రసం, ఉప్పు తగినంత వేసి ఈ మిశ్రమాన్ని బాగా కలపాలి. ఆ తరువాత ఈ తేనె మిశ్రమం లో ఫ్రై చేసిన చికెన్ ముక్కలను వేసి సుమారు 20 నిమిషాలు ఉడికించాలి. అవసరం బట్టి షెజ్వాన్ సాస్ కూడా ఉపయోగించ వచ్చు. ఆ తరువాత స్టౌ మీద నుంచి కూరను దింపేయాలి. అంతే వేడి వేడిగా హనీ చికెన్ రెడీ.

## మీ చర్మం మృదువుగా మరియు కాంతివంతంగా ఉండాలంటే ఈ నియమాలను పాటించాలి!



అందమైన మృదువైన, కాంతివంతమైన చర్మం ఎవరు కోరుకోరు. స్మూత్, ప్రకాశవంతమైన చర్మం అందాన్ని అనేక రెట్లు పెంచుతుంది. కానీ గజిబిజి జీవనశైలి, దుమ్ము, ధూళి, ఎండ వేడిమి వల్ల మన చర్మంలో వేలకొద్దీ సమస్యలు వస్తాయి. ఫలితంగా చర్మంపై నల్లటి మచ్చలు, మొటిమలు, మొటిమలు, చర్మం తేమను కోల్పోయి, నిర్జీవంగా, పేలవంగా మారుతుంది. చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం కోసం చాలా మంది మార్కెట్‌లో విక్రయించే ఉత్పత్తుల వైపు మొగ్గు చూపుతున్నారు.కానీ డబ్బులిచ్చి కొనే వస్తువులు ఆ విధంగా పనిచేయడం లేదు. కాబట్టి చర్మం అందంగా ఉండాలంటే చర్మ సంరక్షణతో పాటు పలు నియమాలను పాటించాలి. మరీ అనుసరించాల్సిన నియమాలేంటో ఇక్కడ పరిశీలించండి -

**1) గోల్డెన్ రూల**

ముందుగా మేకప్ తీయడం అలవాటు చేసుకోండి. మేకప్ చేయడం మనందరికీ ఇష్టం. కానీ బయటి నుంచి తిరిగి వచ్చిన తర్వాత చాలా మంది మేకప్ వేసుకోకపోవడం కనిపిస్తుంది. ప్రజలు ఉదయాన్నే లేచి ముఖాన్ని పూర్తిగా శుభ్రం చేసుకుంటారు. ఇలా చేస్తే రెండు రోజుల్లో చర్మం మరింత చెడిపోతుంది. చర్మం బ్రతకడానికి ఎంత శ్వాస తీసుకోవాలో అంతే శ్వాస తీసుకోవాలి. మేకప్ వల్ల మన చర్మం సరిగా శ్వాస తీసుకోదు. అందుకే ఎంత కష్టమైనా ఇంటికి వెళ్లి మేకప్ వేసుకోవాలి. కాటన్ బాల్ తో కొద్దిగా ఆలివ్ ఆయిల్ ను ముఖంపై సున్నితంగా మసాజ్ చేస్తే మురికి, మేకప్ తొలగిపోతాయి.

**2) సన్‌స్క్రీన్ తప్పనిసరిగా అప్లై చేయాలి**

ఇంటి బయట అడుగు పెడితే సన్‌స్క్రీన్ తప్పనిసరి. %ఛ్రాఖీ% ఉన్న సన్‌స్క్రీన్ %ఖవాా% మరియు %ఖఎదీ% కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. వడదెబ్బ వల్ల మన చర్మంపై ముడతలు ఏర్పడి మరెన్నో సమస్యలు వస్తాయి. కాబట్టి ఎండ వేడిమి నుంచి చర్మాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.

**3) ఆహారం పట్ల శ్రద్ధ వహించండి**

మీ చర్మం ఎలా కనిపిస్తుంది అనేది మీరు తినే దానిపై ఆధారపడి ఉంటుంది. ఆకు కూరలు, పండ్లు, ప్రొటీన్లు మరియు విటమిన్లు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే మీ చర్మం కూడా అందంగా ఉంటుంది. కొవ్వు మరియు చక్కెర తక్కువ మరియు విటమిన్-సి సమృద్ధిగా ఉన్న ఆహారాలు తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది.

**4) నిద్ర**

చర్మానికి తగినంత నిద్ర అవసరం. కాబట్టి ప్రతి రాత్రి 8 గంటలు నిద్రపోవడానికి ప్రయత్నించండి. సరిగ్గా నిద్రపోకపోతే చర్మం అలసిపోతుంది.

**5) మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోండి**

మంచి చర్మం కోసం తగినంత నిద్ర మరియు తగినంత నీరు అవసరం. ప్రతిరోజూ కనీసం 8 గ్లాసుల నీరు త్రాగాలి. అలాగే జ్యుసి పండ్లు, కూరగాయలు తినండి, వాటి నుండి మీ శరీరానికి నీరు అందుతుంది.

**6) మొటిమలకు దూరంగా ఉండండ**

రోజుకు మూడు సార్లు గోరువెచ్చని నీటితో మీ ముఖాన్ని కడగాలి. ఆల్ఫా హైడ్రాక్సిల్ యాసిడ్ లేదా బీటా హైడ్రాక్సిల్ యాసిడ్ క్లెన్సర్‌తో ప్రతిరోజూ మసాజ్ చేయండి. ఇది మొటిమలకు కారణం కాదు! ముల్తానీ మట్టిని వాడవచ్చు.

**ఇలా చేయకూడదు**

1) ధూమపానం చర్మానికి ఎంత హానికరమో ఆరోగ్యానికి కూడా అంతే హానికరం. సిగరెట్‌లోని నికోటిన్ రక్త నాళాలను అడ్డుకుంటుంది, మీ చర్మానికి ఆక్సిజన్ ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. 2) స్పైసీ, స్పైసీ ఫుడ్స్ కు దూరంగా ఉండటం మంచిది. 3) మేఘావృతం లేదా చల్లగా ఉంటే సన్‌స్క్రీన్‌ను నివారించండి. మీరు బీచ్ లేదా మంచుతో కప్పబడిన ప్రదేశానికి వెళితే, మీ ముఖంపై %ఛ్రాఖీ% 30 ఉన్న సన్‌స్క్రీన్‌ని అప్లై చేయండి. 4) వర్కవుట్‌కు ముందు లేదా తర్వాత చర్మాన్ని ఎప్పుడూ జాగ్రత్తగా చూసుకోకండి. 5) చేతితో మొటిమలను చిప్ చేయవద్దు, అది పెద్దదిగా మారవచ్చు. మొటిమలు రావడం కనిపిస్తే, ముందుగా రోజ్ వాటర్‌తో కడిగేసి, ఆ తర్వాత చల్లని గ్రీన్ టీ బ్యాగ్‌ని మొటిమల స్థానంలో ఉంచండి.

## గుండెలో మంటా?.. కంగారొద్దు..

మధ్యాహ్నం లేదా రాత్రివేళ కడుపునిండా తిన్న తర్వాత కాసేపటికి పొట్ట పైభాగం నుండి ప్రారంభమై సన్నని మంట లాంటి నొప్పి నెమ్మదిగా తీవ్రమవుతూ ఛాతీ వరకు పాకుతుంది. కొన్ని సందర్భాలలో తీవ్రమైన నొప్పి కూడా వస్తుంది. దీనిని బట్టి చూస్తే గుండె నొప్పి అనుకుని కంగారు పడతాం. కానీ ఇది ఎసిడిటీ వలన వచ్చే సమస్య. అందువలన కంగారుపడి డాక్టర్ దగ్గరకు వెళ్ళకుండా ఇంటిలో సులభంగా దొరికే వస్తువులతో ఛాతీ మంటను తగ్గించుకోవచ్చు.

గుప్పెడు పుదీనా ఆకులను కప్పు నీటిలో నానబెట్టి భోజనం అనంతరం ఆ నీటిని తీసుకోవాలి. ఆ విధంగా కొన్ని రోజులపాటు క్రమం తప్పకుండా తీసుకుంటే గుండెలో మంట తగ్గుతుంది. భోజనం చేసిన వెంటనే చిన్న బెల్లం ముక్కను బుగ్గన పెట్టుకొని చప్పరిస్తూ ఉంటే ఎసిడిటీ తగ్గుతుంది. భోజనం అనంతరం కొన్ని తులసి ఆకులను నమిలి మింగాలి. ఈ విధంగా కొన్ని రోజులు చేస్తుంటే ఎసిడిటీ,



గుండెలో మంట తగ్గుతాయి. ఒక కప్పు నీటిలోసోంపు గింజలు వేసి ఉడికించి రాత్రిపూట అలా ఉంచి ఉదయమే వడకట్టి ఆ నీటిలో తేనె కలిపి పరగడుపున తాగాలి.

గ్లాసు గోరువెచ్చని నీటిలో చిటికెడు ఇంగువ వేసి ఉదయం పరగడుపున తీసుకుంటే అనుకున్న ఫలితం కనపడుతుంది. మధ్యాహ్నం, రాత్రి సమయంలో భోజనం అయిన వెంటనే ఐదు లేదా పది నిముషాల పాటు నడవటం అలవాటు చేసుకుంటే తిన్న ఆహారం జీర్ణం అవుతుంది. అలాగే ఎసిడిటీ తగ్గుతుంది. ఆహారంలో పీచుపదార్థం ఉండేలా చూసుకుంటే జీర్ణ శక్తి పెరుగుతుంది. తద్వారా గుండె మంట, ఎసిడిటీ తగ్గుతుంది. ఎసిడిటీతో బాధపడేవారు ఒకేసారి కాకుండా నాలుగయిదుసార్లు తక్కువ మొత్తంలో ఆహారం తీసుకోవాలి. పొట్టను ఖాళీగా ఉంచకూడదు. అలాగే వేపుడు కూరలు, మసాలాలకు దూరంగా ఉండాలి


## అరిటాకులో తిన్నారంటే.. గ్రీన్ టీ తాగినట్లే..

ఆకేసి... పప్పేసి అరిటాకు విందు


అరిటాకులో భోజనం చేసి ఎన్నాళ్లైంది? ఏమో గుర్తు చేసుకోవడానికి ఎంత ప్రయత్నించినా సాధ్యం కావడం లేదు. బఫే భోజనాలు వచ్చిన తర్వాత పెళ్లి భోజనం అరిటాకులో వడ్డించడం దాదాపుగా మర్చిపోయారు. అయితే, అరిటాకులో భోజనం చేస్తే కలిగే ప్రయోజనాలు తెలుసుకుంటే మాత్రం కచ్చితంగా ఆ అలవాటును వదులుకోరు.

●గ్రీన్ టీ తాగితే కలిగే ప్రయోజనాలను అరిటాకులో భోజనం చేయడంలోనూ పొందవచ్చు. గ్రీన్ టీ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు అరిటాకులో కూడా ఉంటాయి. వీటితోపాటు అరిటాకులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ సుగుణాలు అదనంగా ఉంటాయి. ఆహారం క్రిమికీటకాదులతో కలుషితమైతే వాటిని అరిటాకులోని ఈ సుగుణాలు హరించి వేస్తాయి.

●ఒకవేళ భోజనం విషపూరితమై ఉంటే అరిటాకు



రంగు మారుతుందని, అందుకే రాజులు బంగారు, వెండి పళ్లేలు లేదా అరిటాకులో భోజనం చేసేవారని చెబుతారు. ప్రాచీన గ్రంథాలే కాదు అరిటాకులో భోజనం చేయడాన్ని ఆధునిక పరిశోధనలు కూడా ఆమోదిస్తున్నాయి. ఇందులోని సుగుణాలు క్యాన్సర్ నివారణిగా పని చేస్తాయని అధ్యయనాల ద్వారా తెలుస్తోంది. అలాగే ఒక చైనా పరిశోధన... పార్కిన్‌సన్స్ వ్యాధిగ్రస్థులకు అరిటాకు మేలు చేస్తుందని తెలియచేసింది. అరిటాకును అలాగే తినలేరు, కాబట్టి అందులో భోజనం చేయడం మంచిదని పరిశోధకుల అభిప్రాయం.



**నీటి బొట్టు నిలవదు**

●అరిటాకును బాగా పరిశీలించండి. ఇది వాటర్‌ప్రూఫ్‌గా ఉంటుంది. నీటి బిందువులు తామరాకు మీద జారిపోయినట్లే అరిటాకు మీద కూడా నిలవకుండా జారిపోతాయి. ఆకులోని స్వచ్ఛమైన సువాసన, ఔషధగుణాలు వేడి పదార్థాల ద్వారా ఆహారంలో కలిసిపోతాయి. రుచిని ఇనుమడింప చేస్తాయి. అరిటాకులో భోజనం చేస్తే కలిగే ఫీల్‌గుడ్ ఫ్యాక్టర్‌లోని రహస్యం అదే.

పరిశుభ్రంగా తిందాం

●అరిటాకులో భోజనం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మాట్లాడుకున్నాం. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే... పంటల మీద పెస్టిసైడ్స్ స్వైర విహారం చేస్తున్న ఈ రోజుల్లో అరిటాకును వాడడంలో కొన్ని ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుని తీరాలి.

ఆకులను ఉప్పు కలిపిన నీటిలో ముంచి శుభ్రం చేయాలి. పైన చెప్పుకున్నట్లు అరిటాకు పై పొర మైనం రాసినట్లు వాటర్ ప్రూఫ్‌గా ఉంటుంది. కాబట్టి ఇతర ఆకులకు పట్టినట్లుగా క్రిమిసంహారక మందులు ఆకును అంటిపెట్టుకోలేవు. అయినప్పటికీ శుభ్రం చేయడంలో అలసత్వం వద్దు.

## స్వీట్ కార్న్ లాలీపాప్స్, చికెన్ బీట్‌రూట్ సమోసా తయారీ

వెరైటీగా ఈ వంటకాలు ట్రై చేయండి. మీ కుటుంబానికి కొత్త రుచులు పరిచయం చేయండి.

స్వీట్ కార్న్ లాలీపాప్స్

**కావలసిన పదార్థాలు**

చిల్లీ ఫ్లేక్
మిరియాల పొడి
జీలకర్రజి
ధనియాలు అర టీ స్పూన్ చొప్పున
పచ్చిమిర్చి - 2
%స్వీట్ కార్న్ - ఒకటిన్నర కప్పులు
ఉప్పు - తగినంత
కార్న్ ఫ్లేక్స్ - ముప్పావు కప్పు (మరీ మెత్తడి పొడిలా కాకుండా.. చిన్నచిన్న ముక్కలుగా చేసుకోవాలి)
బంగాళ దుంప తురుము - అర కప్పు
మొక్కజొన్న పిండి - 2 టీ స్పూన్లు
మైదా పిండి - 1 టీ స్పూన్
నీళ్లు - కొద్దిగా
నూనె - డీప్ ఫ్రైకి సరిపడా

**తయారీ విధానం**

ముందుగా స్టవ్ ఆన్ చేసుకుని.. చిన్న మంటపైన జీలకర్ర, ధనియాలు, పచ్చిమిర్చి, స్వీట్ కార్న్ వేసుకుని బాగా వేయించాలి.



అందులో చిల్లీ ఫ్లేక్, మిరియాల పొడి, కొద్దిగా ఉప్పు వేసుకుని గరిటెతో తిప్పుతూ ఉండాలి. అనంతరం అవన్నీ మిక్సీలో వేసుకుని మిక్సీపట్టుకోవాలి. ఆ మిశ్రమాన్ని ఒక పాత్రలోకి తీసుకుని, అందులో బంగాళదుంప తురుము, అర కప్పు కార్న్ ఫ్లేక్స్ వేసుకుని బాగా కలిపి ముద్దలా చేసుకుని, చిన్న చిన్న బాల్స్‌లా చేసుకోవాలి. తర్వాత ఒక చిన్న బౌల్‌లో మైదా పిండి, మొక్కజొన్న పిండి వేసుకుని నీళ్లతో కాస్త పలచగా కలపాలి. ఆ మిశ్రమంలో బాల్స్ ముంచి, మిగిలిన కార్న్ ఫ్లేక్స్ ముక్కలని పట్టించి నూనెలో డీప్ ఫ్రై చేసుకోవాలి. టొమాటో సాస్‌తో సర్వ్ చేసుకుంటే భలే రుచిగా ఉంటాయి ఈ లాలీపాప్స్.



**చికెన్ బీట్‌రూట్ సమోసా**

**కావలసిన పదార్థాలు**

బోన్‌లెస్ చికెన్ - పావు కప్పు (ఉప్పు, కారం, పసుపుతో పాటు మసాలా వేసి, మెత్తగా ఉడికించి, తురుములా చేసుకోవాలి)
బీట్‌రూట్ తురుము - 4 టేబుల్ స్పూన్లు
సోయా సాస్, టొమాటో సాస్ - 1 టేబుల్ స్పూన్ చొప్పున
మైదా పిండి - 2 కప్పులు, గోధుమ పిండి - 1 కప్పు
మిరియాల పొడి - 1 టీ స్పూన్
బీట్‌రూట్ రసం - సరిపడా (చపాతీ ముద్ద కోసం నీళ్లకు బదులుగా బీట్‌రూట్ రసం కలుపుకోవాలి)
ఉప్పు - సరిపడా
నూనె - తగినంత

తయారీ విధానం

ముందుగా ఒక బౌల్ తీసుకుని, అందులో బీట్‌రూట్ తురుము, మిరియాల పొడి, చికెన్ తురుము, సోయా సాస్, టొమాటో సాస్, కొద్దిగా ఉప్పు వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి. మరో బౌల్‌లో మైదా పిండి, గోధుమ పిండి, అర టేబుల్ స్పూన్ నూనె, కొద్దికొద్దిగా బీట్‌రూట్ రసం పోసుకుంటూ, ఉప్పు వేసి చపాతీ ముద్దలా చేసుకోవాలి. దానిపైన తడిబట్ట కప్పి, అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. పిండిని చిన్న చిన్న ఉండల్లా చేసుకుని, ఆ ఉండల్ని చపాతీలా వత్తి, సమోసాలా చుట్టి అందులో చికెన్ మిశ్రమాన్ని వేసి ఫోల్డ్ చెయ్యాలి. వాటిని నూనెలో వేయించి తీస్తే.. సరిపోతుంది.

## సంక్రాంతి పర్వదినాన ప్రతి ఇంట
# సిరిసంపదలు తులతూగాలి
### - టీడీపీ సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్

**మదనపల్లి –ఆంధ్రనాడు, జనవరి 14:** సంక్రాంతి పర్వదినాన ప్రతి ఇంట సిరిసంపదలు తులతూగాలని టిడిపి సీనియర్ నేత ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హిందూ పర్వదినాలలో సంక్రాంతి పండుగ ముఖ్యమైందన్నారు. మూడురోజులపాటు భోగి,మకర సంక్రాంతి,కనుమలను అత్యంత వైభవంగా జరుగుకుంటారన్నారు.ఈ పండుగ ప్రజల జీవితాల్లో ఆనందం నింపాలని,అష్టైశ్వర్యాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది తన



స్వగ్రామమైనా నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువమంత్రి నారా లోకేష్ బాబు తమ కుటుంబ సభ్యులు సంక్రాంతి వేడుకలలో పాల్గొని సందడి చేశారన్నారు.ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండాలని తద్వారా అన్నదాతల జీవితాలలో ఆనందం వెల్లివిరియాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో ఏపీ,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారధ్యంలో మదనపల్లి నియోజకవర్గం సుభిక్షంగా మారాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## కాలనీలో ఫలితాలు ఇస్తున్న
# చెత్త సేకరణ ఎలక్ట్రిక్ ఆటోలు

**రామకుప్పం-ఆంధ్రనాడు, జనవరి 14:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కడ పాలకవర్గం, చైర్మన్ కంచర్ల శ్రీకాంత్, కే పి ఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, ఆదేశానుసారం గ్రామాలలో ని కాలనీ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఎలక్ట్రిక్ ఆటోలను గతంలో గ్రామ పంచాయ తీలకు పంపిణీ చేశారు. ప్రస్తుతం రామకుప్పంలోని ఎలక్ట్రిక్ ఆటో ప్రతి ఇంటి వద్దకు వచ్చి చెత్త



సేకరణ చేస్తున్నది ఉదయం 6 నుంచి 12 గంటల వరకు మొత్తం గ్రామంలో ఈ కార్యక్రమం చేస్తున్నారు ఇంటింటికి ఎలక్ట్రిక్ ఆటో చెత్త సేకరణకు రావడం పట్ల ప్రజలు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా ఆటో డ్రైవర్ మాత్రమే ఉండడం వల్ల చెత్త ను డంపింగ్ యార్డ్ కి తరలించే సమయంలో అతనికి ఒక సహాయకుడు పలుగు పార అవసరం లేకపోవడం వల్ల కొంచెం ఇబ్బందిగా ఉన్నట్టు తెలిసింది చేతిలో చెత్తను కిందికి తోయడం వల్ల ఇబ్బందిగా ఉన్నదని సహాయకుడు పేర్కొన్నారు అధికారులు స్పందించి దీనిపై సహకారం అందజేసిన అవసరమున్నది.

## గంటావూరులో
# ఘనంగా సంక్రాంతి సంబరాలు
### - ప్రజలకు చైర్మన్ మురుగన్ శుభాకాంక్షలు

**పలమనేరు-ఆంధ్రనాడు, జనవరి 14:** గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, గంటావూరు బీసీ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ మురుగన్ నియోజకవర్గ ప్రజలకు మరియు కాలనీ వాసులకు సంక్రాంతి పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతుల పండుగ, మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన ఈ సంక్రాంతి ప్రతి ఇంట్లో సిరిసంపదలను నింపాలని కోరారు.ఈ ఏడాది సంక్రాంతి వేడుకలను కాలనీలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తు



న్నట్లు ఆయన పేర్కొన్నారు. కాలనీ ప్రజలపై గంగమ్మ తల్లి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పండుగలు మన మధ్య ఉన్న విభేదాలను తొలగించి, ఐకమత్యాన్ని పెంచుతాయని, అందరూ కలిసికట్టుగా పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.

## గ్రామాలలో చెత్త సేకరణకు సైకిళ్ళు పంపిణీ

**రామకుప్పం-ఆంధ్రనాడు, జనవరి 14:** రామకుప్పం మండలంలోని 21 పంచాయతీలకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశానుసారం స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 21 చెత్త సేకరణ సైకిళ్ల గ్రామపంచాయతీలకు ఈఓఆర్డి మురళి కృష్ణారెడ్డి పంపిణీ చేశారు గ్రామాలలో పారిశుద్ధ నిర్మూలనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఉన్నదని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శరవణ కూడా ఉన్నారు.




# మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీతో స్వస్థత హాస్పిటల్ ఎంఓయూ

**కురబలకోట –ఆంధ్రనాడు, జనవరి 14:** మదనపల్లి సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీతో ప్రముఖ సామాజిక వేత్త, పద్మభూషణ్ డాక్టర్ మొహమ్మద్ అలీ ఆధ్వర్యంలోని సత్సంగ్ ఫౌండేషన్‌కు చెందిన స్వస్థత హాస్పిటల్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ, మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలగా ప్రారంభమై నేడు డీమ్డ్ యూనివర్సిటీ స్థాయికి ఎదిగిన ప్రస్థానాన్ని వివరించారు. యూనివర్సిటీలో విద్యార్థులు, అధ్యా పకులు, టీచింగ్ నాన్‌టీచింగ్ సిబ్బందికి అందిస్తున్న మౌలిక సదుపాయాలు,అలాగే మిట్స్ విద్యార్థులు దేశంలోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించిన విషయాలను ఆయన వివరించారు.





ఈ సందర్భంగా స్వస్థత హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, తమ సత్సంగ్ ఫౌండేషన్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు గిరిజనులు,పేద ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం,తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. మదనపల్లె నక్కలదిన్ని వద్ద పేద ప్రజల కోసం ఆధునిక సౌకర్యాలతో స్వస్థత హాస్పిటల్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ హాస్పిటల్‌లో డెంటల్, ఆర్థో, గైనిక్,ఆఫ్తాల్మాలజీ, న్యూరో విభాగాల్లో అనుభవజ్ఞులైన వైద్యులు సేవలందిస్తున్నారని తెలిపారు. పేద రోగుల నుంచి కేవలం బెడ్ చార్జీలు, ల్యాబ్ చార్జీలను మాత్రమే తీసుకుని,మందులు ఉచితంగా అందిస్తు న్నామని చెప్పారు. అలాగే మిట్స్ విద్యార్థులు, అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బందికి ఉచిత వైద్య సంప్రదింపులు అందిస్తామని వెల్లడించారు. మిట్స్ డీమ్డ్ టు బి యూని వర్సిటీ తో ఎంఓయూ కుదరడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ ఆదర్శ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవికుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్, వివిధ విభాగాధిపతులు, స్వస్థత హాస్పిటల్ అడ్మిన్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామక్రిష్ణా రెడ్డి 90వ జయంతి వేడుకలు

**పలమనేరు-ఆంధ్రనాడు, జనవరి 14:** చిత్తూరు మాజీ ఎంపీ కీ. శే. నూతనకాల్వ రామక్రిష్ణా రెడ్డి 90వ జయంతి వేడుకలు పలమనేరు, పెద్ద పంజాని లలో బుధవారం ఘనంగా జరిగాయి. పెద్దపంజాణి మండలంలోని కెలవాతిలో పలమ నేరు శాసన సభ్యులు అమరనాథరెడ్డి తమ కుటుంబీకులతో కలసి రామక్రిష్ణా రెడ్డి స్మృతి వనంలో పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు సైతం ఆయనను స్మరించుకొని జిల్లాకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదే విధంగా పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ నాయకులు ఆర్వీ బాలాజీ, ఆర్బీసీ కుట్టి,గిరిబాబు ల నాయకత్వంలో ఆయన చిత్ర పటానికి పూజలు చేసి నివాళులు అర్పించగా అన్ని మండలాల టీడీపీ శ్రేణులు ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో పెద్దపంజాణి,



గంగవరం,పట్టణ నాయకులతో పాటు జిల్లాలోని పలువురు ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యేకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

సంక్రాంతి పండుగ సందర్భంగా పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని కూటమి నాయకులు బుధవారం కలసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పలమనేరు నియోజకవర్గం లోని మీడియా మిత్రులతో పాటు పలమనేరు పట్టణ మరియు గంగవరం,పెద్దపంజాని,చౌడేపల్లి మండల నాయకులు ఆర్బీసీ కుట్టి, గిరిబాబు,గిరిధర్ గోపాల్,ప్రతాప్ కుమార్ రెడ్డి,దీపిక కృష్ణమూర్తి,మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ చాంద్ భాషా,ఈశ్వరాలయం చైర్మన్ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ మంజునాథ్, ప్రసాద్,సరస్వతి కేఫ్ రూపేష్, పలమనేరు రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం నాయకులు జయరామిరెడ్డి,పల్లె రుచులు అమరనాథ్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వెంకట మునిరెడ్డి లు ఎంఎల్ఎ ను కలసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా ధనుర్మాస పూజలు

**రామకుప్పం-ఆంధ్రనాడు, జనవరి 14:** ధనుర్మాసం ప్రారంభం నుంచి రామకుప్పంలోని శివాజీ నగర్ కాలనీకి చెందిన భజన బృందం తెల్లవారుజామున నాలుగు నుంచి 8 వరకు గ్రామంలో శ్రీ లక్ష్మీనారాయణ భజన చేస్తారు ఉదయం వీరు చన్నీటితో స్నానం చేసి దైవ కార్య పూజ చేసి గ్రామం లోకి శ్రీ లక్ష్మీ నారాయణ భజనతో గ్రామంలో పూర్తిగా అన్ని వీధులలో వీరు పర్యటిస్తారు అనాదిగా ఈ ఆచారం ఉన్నదని దానిని నెరవేరుస్తున్నామని సాంప్రదాయాన్ని సంక్రాంతి పండుగ వరకు నిర్వహిస్తుంటారు వీరు భోగి పండుగ రోజు ఇంటింటి వద్దకు వెళ్లి పండగ సందర్భంగా అతిథులు వచ్చిన విధంగా గృహస్తులు వారికి తగిన సత్కారం చేయడం ఆనవాయితుగా ఉన్నది అంతరించిపోతున్న సాంస్కృతిక కలలకు వీరు పునర్జీవనం చేస్తున్నారు, భోగి పండుగ సందర్భంగా గ్రామాలలో తెల్లవారుజామున భోగి మంటలు వేసి సంక్రాంతి పండుగకు ప్రజలు శ్రీకారం చుట్టారు ఏది ఏమైనా ఈసారి సంక్రాంతి పండగ సందడి తగ్గింది.

# నీతి పద్యాల పుస్తకావిష్కరణ



**గంగవరం-ఆంధ్రనాడు, జనవరి 14:** పలమనేరుకు చెందిన ప్రముఖ సంస్థ శ్రీ బాల వినాయగర్ ప్రింటర్స్ అధినేత, కీర్తిశేషులు పూజారి శ్రీనివాసులు జ్ఞాపకార్థం, వారి సోదరుడు పూజారి గంగాధరం ముద్రించిన నీతి పద్యాల పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం గంగవరం మండలం, కీలపట్లలో ఘనంగా జరిగింది. సమాజంలో నైతిక విలువల పెంపొం దించడానికి, ముఖ్యంగా విద్యార్థులకు మంచి ప్రవర్తనను నేర్పించే ఉద్దేశంతో ఈ నీతి పద్యాల పుస్తకాలను గంగాధరం రూపొందించారు. తన సోదరుడు శ్రీనివాసులు స్మారకార్థంగా ఈ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం విశేషం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పూజారి శ్రీనివాసులు జ్ఞాపకార్థం ఇలాంటి విజ్ఞానదాయకమైన కార్యక్రమాన్ని చేపట్టిన గంగాధరంని అభినందించారు. పుస్తక పంపిణీ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు మేలు జరుగు తుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కీలపట్ల సర్పంచ్ చంద్ర, తులసీనాథం నాయుడు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published Edited and Owned by M.HARIBABU, Printed at AKSHARA PRINTERS, 1st Floor, SSS Complex, Air Bypass Road, Tirupati Town, Tirupati District, A.P., Published at AKSHARA PUBLICATIONS, Tirupati, Editor : M.Hari Babu , Cell : 9490400684, RNI: 2009/28733